Regd No. S. NL. 10 | 14 పేజీలు 75 పైసలు | 7-5-1982 శుక్రవారం

Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టెట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
దస్తావేజులు, మార్కుల కవితాలు
ప్రాంసరీనోట్లు, బ్రై సెన్సులు, ప్లానులు,
రేడియో డయాగ్రాములకు కాపీలు
తీసియివ్వబడును.
Rtn. డి. సి. హరిదాసు,
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
Phone : 3649

నవోదయ

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 53 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 18

ప్రఖ్యాతిగాంచిన
'కేమాండ్స్'
సూటింగులకు
అతిరైజ్డ్ డీలర్లు
మాడరన్ స్టోర్స్
బ్రింకురోడ్ - నెల్లూరు.

ముఖ్యమంత్రి మీద దాస్ అసంతృప్తి

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు (ఐ) కమిటీ మళ్ళీ కష్టాలలో పడింది. గాంధీభవన్‌లోని రెండుఅంతస్థులను ఇప్పుడు కాంగ్రెస్ (ఇ) ఆక్రమించుకుంది. ఇదివరలో వెంగళరావు కాంగ్రెసు వున్న భాగాన్ని, పిన్నమనేని కూడా కాంగ్రెసు (ఇ) కలుపుకుంది.

కాని సిబ్బందికి జీతాలు ఇవ్వడమే కష్టంగా వుంది. శ్రీ కోన ప్రభాకరరావు ఏ ముఖ్యమంత్రికయినా పి. సి. సి. అధ్యక్షునిపై అంకుశం ధనమే. ముఖ్యమంత్రి కరుణిస్తేనే పి. సి. సి. కి నిధులు లభిస్తాయి. ఇవ్వేవాడికి పుచ్చుకునేవాడు లోకువ అన్న సామెతను సార్థకంచేస్తూ పి సి. సి. అధ్యక్షుడు ఎల్లప్పుడూ ముఖ్యమంత్రికి అడకువగానేవుంటూవస్తున్నాడు. అయితే ప్రభాకరరావు హయాంలో ఈ మరొకరులేరు. కాంట్టి పి. సి. సి (ఐ) అధ్యక్షుడు పిత్రూరుదాసు ధనంకోసం వేసుగా ముఖ్యమంత్రి దయాదాక్షిణ్యాలపైన ఆధారపడవలసివస్తున్నది. అయితే ముఖ్యమంత్రి శ్రీ వెంకట్రామ్ది అంకతేలికగా చేయిదిలించే తత్వంకాదు. ఆయన వ్యవహారాలను వానుస్తాడు.

డాక్టర్ చెన్నారెడ్డి హయాంలో పంచాయితీ ఎన్నికల దరఖాస్తులు స్వీకరించడానికి అభ్యర్థులనుంచి పార్టీ రుసుము వసూలుచేసింది. అప్పుడు కుప్పతిప్పలుగా దరఖాస్తులు వచ్చాయికాని ఎన్నికలు జరగలేదు; డబ్బు అభ్యర్థులకు తిరిగి ఇవ్వనూలేదు. అది పార్టీకి విరాళంగా జమపడింది. దానితోలాకుడబ్బు దాదాపు 12 లక్షలరూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేశారు. ఆ డబ్బుపైనెలకు సుమారు పదిపేల రూపాయలు వడ్డీ లభిస్తున్నది. ఆ డబ్బుకోసే పి. సి. సి. ఆఫీసు నడుస్తున్నది. అయితే అది ఏమూలకూ చాలదు. పి సి సి (ఐ)కి రెండుకర్యాలయాలు, వాటి నిర్వహణ, సిబ్బంది జీతాలు ఇతర ఖర్చులకు ఈ ధనం ఏపాటి? అందువల్లనే ఇటీవల సిబ్బంది జీతాలు యివ్వడానికే కూడా కష్టమై పోతున్నది.

ఇటువంటి పరిస్థితి పి. సి. సి. (ఐ) అధ్యక్షుడికి సహజంగానే కష్టం కలిగిస్తున్నది. ఆయన రాజకీయ ప్రత్యర్థులు యిప్పటికే ఆయన పై "యుద్ధం" ప్రకటించారు. దాము అసమర్థుడని వారు విందలు గుప్పిస్తున్నారు. ఇటువంటి విమర్శకు దిగవలసిందేలేదు. అయన ఇటువంటి వ్యవహారాలు తెలియనివాడేమీ కాదు. దానికి చరిత్రయే రాజకీయ జీవితం వున్నది. అయితే రాజకీయ ప్రత్యర్థుల విమర్శలకుతోడు, పార్టీ ఆర్థికపరిస్థితి క్షీణించడం అయనకు దిగ్భ్రాంతికరంగా వున్నది. అయన ఈవిషయాలేవీ బాహాటంగావెల్లడించరు. కాని సిబ్బందికి జీతాలు యివ్వలేనిపరిస్థితి సహజంగానే బాధకలిగిస్తుంది.

ముఖ్యమంత్రి వెంకట్రామ్ వ్యవహారం దానికు వల్లకాదని అయన పన్నిహతులు చెబుతున్నారు. అయన తమ అసంతృప్తిని దాచుకునే మనిషికాదు. ముఖ్యమంత్రికే కుండబద్దలుకొట్టినట్లు అప్పుడప్పుడు చెబుతుంటారు. దాను సహజంగా వచ్చుపోయే మనిషేకాని రాజ్యసభ ఎన్నికల సమయంలో మొదటిసారిగా అయనకు ముఖ్యమంత్రి వైఖరి నచ్చలేదు. దాను అయిదిపీట్లకే పోటీ పెట్టాలన్న అభిప్రాయంతో మొదటినుంచీ వున్నారు. వెంకట్రామ్ అనుకున్నట్లే కాదనలేదు వివరి విముఖం శరకు వ



హారాన్ని నానుస్తూవచ్చారు. చివరకు ఆ పేరు నిర్ణయం పి.సి.సి. (ఐ) అధ్య

—కొరవ 9 వ పే

★ హైదరాబాదు లేఖ ★

పి సి సి ఐ సిబ్బందికి జీతాలివ్వడమే కష్టంగా వుందట!

ఐనా ముఖ్యమంత్రి సహాయం అందజేయడం లేదట!

రాజ్యసభ ఎన్నికల విషయంలోకూడా అసంతృప్తేనట!

పి. సి. సి. (ఐ) అధ్యక్షుడుగా ఎన్నుకున్నప్పటి పరిస్థితిలేదు ఇప్పటి పరిస్థితిలేదు. ప్రభాకరరావు చేతిలో రబ్బరు స్టాంపులాగా వుండేది. అప్పటి రవాణామంత్రి శ్రీ కె. రోశయ్యను అయన పి. సి. సి (ఐ) కోశాధికారిగా వేసుకున్నాడు. వారిద్దరూ మంచిమిత్రులేకాక, రాజకీయంగా కూడా ఏకాభిప్రాయాలు కలిగినవారు. రోశయ్య సమర్థతవల్ల ప్రభాకరరావుకు ఏనాడూ డబ్బుకు ఇబ్బంది లేకపోయింది. ముఖ్యమంత్రిపై నేరుగా ఆధారపడవలసిన అవసరమూ లేకపోయింది.

వ్యవహారం కొంత ఎన్నుమైన ధోరణిలో పోగింది ప్రభాకరరావుగడుసుతనం, అంజయ్య మెతకతనంవల్ల ప్రభాకరరావు వున్నంతకాలం ధీమాగానే పనిచేశాడు.

పోతే, ఇప్పుడు పరిస్థితి మళ్ళీ మొదటికి వచ్చింది. పి.సి.సి. ఆఫీసు నడపడం కష్టమైపోతున్నది. రోశయ్య ఇప్పుడు మంత్రికాదు. మంత్రికాకుండా కోశాధికారి కావడంవల్ల అయన పెక్కు పరిమితులకు లోబడిపనిచేయవలసివస్తుంది. పి.సి.సి.లో అంతకంటే ఆర్థికంగా దక్షత కలిగినవారు

ప్రతిరోజూ పసందు భోజనం

వారం పొడవునా ప్రతిరోజూ మేము వడ్డించే
విందుభోజనంతోపాటు
లెమన్‌రైస్, కర్డ్‌రైస్, బోస్మారైస్,
కోకోనట్‌రైస్, స్వీట్
ఈ నోరూరించే ప్రత్యేక వంటకాలలో
ఒకటిచేర్చి భోజనాన్ని పసందు భోజనం చేస్తున్నాము.
మా విందుకు మీకిదే ఆహ్వానం
ప్లేటు భోజనం రూ. 2-50లు



వెంకటరమణ విలాస్
కాఫీ. భోజన హోటల్.
బొగతోట :: నెల్లూరు.

• ప్రతి మంగళవారం రద్దీవలన భోజనము సెక్షన్ డీలక్స్ నుండి వెంకటరమణ విలాస్‌కు మార్చబడినది.

ముచ్చటైన 3 వారం
సింహపురి చలనచిత్ర చరిత్రలో
"శోభన్‌బాబు" నటించిన చిత్రాలలో
నూతనాధ్యాయం సృష్టించిన
మరియు
విశేష మహిళా ప్రజాదరణ పొందిన
రాజ్యలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్
ప్రేమమూర్తులు
కలర్
శోభన్‌బాబు, లక్ష్మి. రాధ.
మాధవ్ థియేటరులో
14 రోజులకు వసూళ్ళు
రూ. 1,26,135-90
-ద్వారకా పిక్చర్స్ త్రూ విశ్వేశ్వర పిక్చర్స్
నెల్లూరు.

పూర్ణోదయం

7-5-1982 దుందుభి వైశాఖ శుద్ధ పూర్ణిమ శుక్రవారం

నీళ్లు.. నీళ్లు..!

మండువేసవికి, మంచినీటి కరువుకుమధ్య సంబంధం విడదీయరానిదిగా తయారవుతూంది. మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం లక్షలు కోట్లు వెచ్చిస్తూందని ఒకవైపు చెప్తూనే ఉన్నారు; మరొకవైపు వేసవి వచ్చిందంటే జనం మంచినీళ్ళకు అల్లాడిపోతున్నారు. ప్రభుత్వం ఖర్చుచేస్తున్న కోట్ల రూపాయలు, అమలు జరుపుతున్న రక్షిత మంచినీటి పథకాలు, వేయిస్తున్న బోరింగు బావులు ఏమవుతున్నాయోగాని, రాష్ట్రంలో మంచినీటి కరువు రక్కసి మాత్రం ఒక మొండి శిఖండిగా తయారైంది

నెల్లూరుజిల్లాలో పలుప్రాంతాలలో మంచినీటికి జనం ఇబ్బందులు పడ్తున్నట్టు వార్తలందుతున్నాయి. ముఖ్యంగా ఉదయగిరి, ఆత్మకూరు, కావూరు, వెంకటగిరి, నాయుడుపేట, సూళ్లూరుపేట వగైరా మెట్ట తాలూకాలలోని అనేక గ్రామాలలో బావులు ఎండిపోయాయని; పశువులకేకాక, మనుషులకు కూడా మంచినీటి కరువు దాపురించిందని తెలుస్తూంది. ఇటీవల జరిగిన జిల్లాపరిషత్ సమావేశం జిల్లాలో మంచినీటి సమస్యను ఎదుర్కొనడానికి 50 లక్షల రూపాయలు మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

ఐతే ప్రభుత్వం 14 లక్షలు మాత్రమే మంజూరు చేసిందట. జిల్లాలో రోజురోజుకూ తీవ్ర రూపం దాలుస్తున్న మంచినీటి సమస్యను తాత్కాలికంగానైనా ఎదుర్కోడానికి ఇది చాలకపోవచ్చు.

జిల్లాలో మంచినీటి కరువు తీర్చడానికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలేవీ సంపూర్ణ ఫలితాలనివ్వలేకపోతున్నాయి. 1974 నుంచి 1980 దాకా-ఆరు సంవత్సరాలలో-జిల్లాలో 63 రక్షిత మంచినీటి పథకాలను ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం కోటీ 17 లక్షల రూపాయలు మంజూరు చేస్తే, ఇప్పటికి అందులో 65 లక్షలు వెచ్చించి 28 పథకాలను మాత్రం పూర్తిచేయగల్గారు. ఇకగాక, ఇదివరకే జిల్లాలో మరొక యాభై మంచినీటి పథకాలు అమలు జరిగివున్నట్టు ప్రభుత్వంలెక్క. అంటే జిల్లాలో ఇప్పుడు దాదాపు ఎనభై గ్రామాలలో రక్షిత మంచినీటి పథకాలున్నాయన్నమాట.

కాని నిజానికందులోవాలుగోవంతుకూడా పనిచేయడం లేదు. మంచినీటి పథకాలై తేవున్నాయి; వాటికి డబ్బు ఖర్చుచేయడమైతే జరిగింది కాని, కొళాయిల్లో నీళ్లు రాని గ్రామాల సంఖ్య ఎక్కువగానేఉంది. అదేమంటే, పథకం మరమ్మత్తులో ఉందంటారు. మరమ్మతుబాధ్యతపంచాయితీలదట. పంచాయితీలకు డబ్బులేకనో, ఉత్సాహంలేకనో, అవిదిక్కు దివాణంలేకుండా పడివున్నాయి. ఉదాహరణకు,ఆత్మకూరు తాలూకాలో ఐదు రక్షిత మంచినీటిపథకాలుంటే, వాటిలో ఒకటిమాత్రం మమూరుగావుంది, మరొకటి అంతంత మాత్రంగా ఉంది. మిగిలినమూడూ నిద్రావస్థలో ఉన్నాయి.

పైగా ఈ రక్షిత మంచినీటి పథకాలు ఆయాప్రాంతాలఅవసరాలు మంచినీటి సమస్యలను బట్టి మంజూరు చేసినట్టు కనబడదు. నోరున్నవాడిదే రాజ్యం అన్నట్టు, ఎవరికి రాజకీయంగా పలుకుబడి, పెత్తనం వుంటుందో వారిప్రాంతానికే ఇవిఎక్కువగా మంజూరైనట్టున్నాయి.

జిల్లాలో రక్షిత మంచినీటి పథకాలగతిఅట్లావుంటే,బోరింగ్ బావులస్థితికూడా అంతకుతక్కువగా ఏమీలేదు. లెక్కకు జిల్లాలో 2620 బోరింగ్ బావులున్నాయి.కాని వాటిలో సగానికి సగమైనా ఉపయోగకరంగా వున్నాయోలేదో!

మంచినీటి కరువుతీర్చడానికి లక్షలు కోట్లు వెచ్చిస్తున్నామని అంకెలగారడీ చేయడమే గాని, వాటివల్ల గ్రామాలలో పరిస్థితి ఏమాత్రం మెరుగుకాలేదు. ప్రతి వేసవీ తనతో మంచినీటి కరువును తెస్తూనేవుంది; ప్రజలను ఇబ్బందుల పాల్జేస్తూనే వుంది. ముప్పయిఅయిదేళ్లస్వపరిపాలన తర్వాత ప్రజలకు కనీసం మంచినీళ్లుకూడా ఇవ్వలేని స్థితిలో ఈదేశం వుందంటే, అందుకు మనల్ని మనమే విందింపు కోవాలి; అంతే!

——

ధాన్యం రవాణా పైనిషేధం తొలగించడం అవసరం!

ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయరాదంటూ కేంద్రప్రభుత్వం చేసిన ఉత్తర్వు రైతులపాలిట శాపమే అయింది; మూలిగేనక్కమీద తాటికాయలాపడింది.

రైతుక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వమైతే ఈనిర్ణయం చేయదు.

అనలిటువంటి నిషేధం విధించవలసిన అగత్యం యిప్పుడేముంది? రాష్ట్రంలో ఎఫ్. సి. ఐ గోడౌన్లనిండా ధాన్యం నిల్వలు పుష్కలంగా వున్నాయి; ముఖ్యమంత్రే ఈ మాట చెబుతున్నారు. మరి అంత పుష్కలంగా వుంటే ఇక ఎగుమతికి అంత రాయమేమిటి? కొద్దో, గొప్పో హెచ్చు తగ్గులు సంభవించినా, మిల్లర్ల కెవే వుండనే వుండికదా?

రానున్న వారం పదిరోజులలో సున్నాలు, దొంగనెంబర్లవంటి రెండవ కారు రకాలు కోతకు వస్తాయి. ఈ ధాన్యానికి స్థానిక మార్కెట్కన్నా, కేరళ, మద్రాసు మార్కెట్లలో గిరాకీ కాస్తి. ప్రభుత్వం అనుమతిస్తే అక్కడి వ్యాపారులువచ్చి రైతుకు గిట్టుబాటైన రేటుతో కొనుగోలుచేస్తారు.

మనరాష్ట్ర మంత్రులు ఈ విషయమై కేంద్రాన్ని ఎత్తిచేసి నిషేధాన్ని తొలగింప వేయకుంటే రైతు నష్టపోతాడు, నాశనమైపోతాడు.

నెల్లూరు —దేవళ్ళ కమలాకరరెడ్డి

ఇదేమి విద్య?

ఇటీవల జరిగిన అరవతరగతి పరీక్షలలో నెల్లూరులోని ఒకపెద్దస్కూలు ఉపాధ్యాయని, పిల్లలనుముందురోజే పిలిపించి, ప్రశ్నలన్నీ చెప్పేసింది. పిల్లలు అవే చదువుకొని పరీక్షలు రాశారు.

స్కూలు టీచర్లే ఈరకంగా తయారైతే ఇకవిద్యార్థులననుకునేదేముంది?అరవతరగతిలోనే పిల్లలకే ఈ అవినీతి అలవాటు చేస్తే, సోమరితనం నేర్పిస్తే ఇక వాళ్ళకి చదువుమీద శ్రద్ధ ఎట్లావస్తుంది? భవిష్యత్తులోవారు ఏమి సాధించగలుగుతారు? విద్యాప్రమాణాలు ఇటువంటి ఉపాధ్యాయులవల్లనే దిగజారిపోతున్నాయి. పాఠాలు చెప్పడానికి పాలుమాలి, పసిపిల్లలను పాడుచేయడంవల్ల మన విద్యారంగం నాశనమైపోతున్నది. ఇటువంటి చదువులు వుండేవేమి? లేకుండేవేమి?

నెల్లూరు —వి. కె. కుమారి.

మాకు మోక్షంలేదా?

ఎన్నిసార్లు పత్రికలలో రాసుకొన్నా, ఎందరు అధికార్లకు, నాయకులకు మొర పెట్టుకొన్నా మాకవిగిరితాలూకా దుస్థితిలో మాత్రం అణువంత మార్పుకానరావడం లేదు.

ఫోస్టా కమిటీ రిపోర్టు ప్రకారం మాకు వాగార్జునసాగర్ నీరు రావాలి; కానీ రాలేదు. కనీసం, కరెంటుయిస్తే మోటర్లతోనైనా పండించుకుంటాం అని మొత్తుకుంటే, విన్పించుకొనేవాడులేడు. బొట్లగూడూరు, ఇర్లపాడు మధ్య 10 మైళ్ళ దూరంలో పది గ్రామాలున్నాయి; ఒక్కదానికీ కరెంటులేదు.

ఒంగోలుకు పరాసరి ఇస్సు అడిగితే, అతీ, గతీ లేదు; బొట్లగూడూరు నుంచి పెద్ద అలవలపాడు మధ్యలో 20 గ్రామాలుంటే, ఒక పబ్లిక్ టెలిఫోన్ మంజూరు చేయలేకపోతున్నారు. ప్రత్యేకంగా తాలూకాఫీసును అడిగి, అడిగి మానుకొన్నాం.

కొన్నిప్రాంతాలు అన్ని సౌకర్యాలతో విలసిల్లుతున్నాయి; అధికారులు వాటినే అభివృద్ధిచేస్తున్నారు. మారుమూలప్రాంతాలు గతిమోక్షంలేక అనాగరికంగా, అంధకారంలో బ్రతుకవలసివస్తున్నది. ఈ తారతమ్యం తొలగదా? మాకు మోక్షం లభించదా?

—తూమాటి కృష్ణమూర్తి
తూమాటివారిపాళెం

పాస్ పుస్తకాలెందుకు?

రైతులకు పాసుపుస్తకాలివ్వారు; కాని కొందరు కట్టనవసరంలేని కిస్తు రశీదు నంబరు ఆ పుస్తకాలలో రాయడంలేదు. కరెంటు బిల్లులకు కార్డుఇస్తే, బిల్లు కట్టిన ప్రతిసారి బిల్లు కలెక్టరు ఆ రసీదు నంబరు కార్డులో రాసి, వేత్రాలు వేస్తున్నాడు. ఆ పద్ధతి రెవిన్యూ అధికారులుకూడా అమలుపరిస్తే పాసుపుస్తకాలవల్ల ప్రయోజనం. పాస్ పుస్తకాలుండీ, కరణం వద్దనికేట్లు కోరుతున్నప్పుడు, కనీసం కిస్తు రసీదులుకూడా నమోదు చేయకుంటే ఇక ఈ పాసుపుస్తకాలెందుకు?

ఈదగాలి —పి. మస్తాన్‌రెడ్డి

——

కావలెను

బి. ఇడి. ట్రయినింగు టీచర్లు, మాంటిసోరి ట్రయినింగు టీచర్లు, హైయ్యర్ ప్యానయిన లేడి టైపిస్టులు, అనుభవంకల అకౌంటెంట్స్.

సర్వోదయ కామ్వెంటు
బ్యారెక్సు
నెల్లూరు – 524001

ఫోన్ : 3922

శ్రీ రామకృష్ణా యాత్రా స్పెషల్ సర్వీస్
7/27, గోపురంవీధి - రంగనాయకులపేట
నెల్లూరు - 524001 ఆం. ప్ర.

45 రోజులు సంపూర్ణ ఉత్తరదేశ యాత్రలు

తే 17—6—82 దిన రైల్వే క్యారేజిలు బయలుదేరును.
పూర్తి వివరములకు : పై అడ్రస్‌కు వ్రాయండి.

HOSTEL JYOTHSNA
Attached to Infant Jesus Public School
24-1816-30 DARGAMITTA, NELLORE.
Phone : 4230

కావలయును

పై హాస్టలులో కేర్ టేకర్స్‌గా (Caretakers) పనిచేయుటకు లేడీ కాండిడేట్స్ (Lady Candidates) కావలెను. కేర్‌టేకర్ 10వ క్లాస్ Fail అయి గానీ Pass అయి గానీ వుండవలెను. అప్లికేషన్స్ పై అడ్రసుకు రిజిష్టరు పోస్టులో పంపవలెను.



విదేశీ పర్యటన పూర్తిచేసుకొని స్వదేశానికి వస్తున్న
A. RAMACHANDRA REDDY
RALLI'S INDIA LTD
గారికి మా హృదయపూర్వకమైన స్వాగతం
నిర్మల ఏజెన్సీస్
సింగర్ 'మెరిట్' సూయింగు మిషన్లు
Authorised Dealers Nellore& Prakasam Dts.
ఉస్మాన్‌సాహెబ్‌పేట - నెల్లూరు-2

నెల్లూరు నుడుచ్చట్లు

విలేఖకుడు

"ఈ దుందుడుకు కలెక్టరు వద్దుబాబు వద్దు!"

"కలెక్టరు సెలవుపీటి పంపించాడు. సెలవు గ్రాంటు అయింది. కలెక్టరుగా ప్రత్యామ్నాయపు నియామకంకూడా జరిగింది"-ఇది హైదరాబాదు వార్త.

ఇక్కడ నెల్లూరులోమాత్రం సెలవు పెట్టనట్లే, బదిలీ గిదలీలేనట్లే, బాబుగారే కలెక్టరుగా శాశ్వతంగా కొనసాగుతున్నట్లే, హెచ్. కె. బాబు మారిపోవాలనేమాటలు, ప్రయత్నాలు హనుమంతునిముందు కుప్పిగంతులయినట్లే, ఎగతాళిగా, హేళనగా, పరిహాసంగా భావింపబడుతున్నాయి. అందరూ అవిధంగా భావించడం లేదనుకోండి!

హరికృష్ణబాబుగారి బదిలీవార్త అదిగో పులి ఇదిగో తోక అన్నట్లుగానేవుంది. ఈసారి బదిలీ ఖాయం: సందేహం లేదు. అసలు ప్రభుత్వం బదిలీచేయవచ్చు చేయకపోవచ్చు: ఇంత గబ్బు పట్టిన తర్వాత ఆయన ఎట్లా ఇక్కడే వుండగలుగుతాడు? ఇక్కడే వుండాలని ఎట్లా ప్రయత్నం చేస్తారు? సిగ్గుచేటు! బాబుగారివల్ల కలెక్టరు గిరికే విలువ పోయింది, ప్రతిష్ఠపోయింది, దెబ్బపోయింది; అధికారికంగా ఆయన పుత్రరువులు బెలామణిఅయితేకావచ్చుకాని; పల్లెల్లో మాత్రం ఆ వున్న కాస్త కారస్థానానికి ఎత్తిపు పోయింది జిల్లాలో ఏదెటును, ఎప్పుట్టను: కదిలించినా ఇది నగ్న సత్యమని చాటుతున్నది.

హరికృష్ణబాబు తాను కలెక్టరు అనుకోలేదు; జిల్లాలో తానే ప్రభుత్వం అనుకోలేదు; గ్రూపు రాజకీయాల జగజెట్టీ గానే వ్యవహరించాడు. కౌన్సిల్ ఎన్నికమొదలు నిన్న మొన్నటివరకు అతను చేసినపనులు బయటపెట్టగలిగితే ఎంతగుండెలు తీసినంతటో వెల్లడవుతుంది. "హెచ్. కె. బాబు కలెక్టరుగా కొనసాగితే జిల్లాలోని పదకొండు శాసనసభస్థానాలు ఇందిరా కాంగ్రెస్‌కు వస్తాయి" అని ముఖ్యమంత్రికి నివేదింపబడిందని వదంతి. ఇందిరా కాంగ్రెస్ బ్రతుకు ఒకకలెక్టరుమీద ఆధారపడడమనేది హాస్యాస్పదమైన విషయం, ఇందిరాకాంగ్రెస్ అంత దివాలా తీసిపోయిందా? ఒకపార్టీ విజయానికి జిల్లా అధికారిని వినియోగించుకోదలచడమా? వినడానికే జుగుప్సాకరంగావుంది.

హెచ్. కె. బాబు ఇందిరా కాంగ్రెస్ రక్షకుడేమీకాదు. ఉదయగిరితాలూకాలో ఏమి జరిగింది? బి. జె. పి. శాసనసభ్యుడు శ్రీ వెంకయ్యనాయుడు గీచిన గీతను దాటగలిగాడా హెచ్.కె. బాబు? ఎందులోనైనా అతని మాటను కాదనగలిగాడా? ఒకరి అధికారానికి దాసినైతే, ఇంకొకరి నోటికి దాసుడైనా డనుకోవాలి! అటువంటి హరికృష్ణబాబే ఇందిరాకాంగ్రెస్ రక్షకుడుగా జిల్లాలోని ఇంకాం. పెద్దలు అభివర్ణించుకున్నారంటే, ఎంత దౌర్భాగ్యస్థితికి దిగజారారా అనిపిస్తుంది.

హెచ్. కె. బాబు హరిజనోద్ధారకుడట; బలహీనవర్గాలకు ఆప్తుడట. ఆయన ఎవరికి స్నేహితుడైంది, ఎవరికిబెలికాడైంది, ఎవరికిపన్నిహితుడైంది, ఆయన ఎవరి మధ్యమెలగుతున్నది జిల్లాలో తెలియని వారులేరు. ఆయన హరిజనగిరిజనబలహీన వర్గాల ఆప్తుడని పేర్కొన్నవారి అంతరాత్మలను అడగండి- రహస్యంగా, ఏమి చెప్తారో! ఒక్క వాస్తవాన్ని ఎవరైనా ఒప్పుకొనితీరాలి- బాబు డైనమిక్ ఆఫీసరు; చేయదలచుకున్నపనిని క్షణాల్లో చేసే, చేయించే చైతన్యశక్తి అతను.

సభ్యతగా మాట్లాడడం, సంయమనంతో వ్యవహరించడం బాబుగారికి తెలియని విషయాలు. నోటీవ్రటంతో డి. ఆర్. ఓ, గానే ఆయన క్రిందిఉద్యోగుల ఆందోళనకు గురియైనాడు ఇన్నేళ్ల అనుభవం తర్వాతకూడా ఆయనలో కించిత్‌కూడా మార్పురాలేదు. హరికృష్ణబాబును డి. ఆర్. ఓ. గా చూచిన కంటితోనే కలెక్టరుగాచూస్తున్న నెల్లూరీయులకు what a fall, what a fall అనిపిస్తున్నది, ఇటువంటి దుందుడుకు కలెక్టరువద్దుబాబూ వద్దు! అంటున్నారు ప్రజలు, ఈపాటికి బదలీ చేయకుంటే ఆయన్ను వెంటనే బదలీచేయండి.

తాజా వార్త

బదలీ ఖాయమే!

కలెక్టరు బాబు బదలీకి ఉత్తరువులయ్యాయి. సెలవుపెట్టలేదు, బదలీ చేయలేదు అనేమాట వుత్తబుకాయింపు. ఆయనస్థానంలో శ్రీమతి సుజాతారావును నియమించడంకూడా జరిగింది.

ఈబదలీ రాజకీయ ప్రతిష్టంబనకు దారితీయదుగదా?

ప్రశ్నాపత్రాల ప్రహసనం!

వి.ఆర్. కాలేజి బి. ఎ. ఫైనలియర్ పరీక్షల్లో ఈరోజు- 7 తేదిన- ఎకనమిక్ డెవలెప్మెంట్ అనే పేపరుకు ప్రశ్నాపత్రాలు రావల్సినవాటికంటే తక్కువ వచ్చాయట. ఇరవైమంది పరీక్షకు కూర్చుంటుంటే, పది ప్రశ్నాపత్రాలే వచ్చాయట. మిగిలిన పదిమందికి బోర్డుమీద ప్రశ్నలురాసి. చదువుకోమన్నారట- ఎలిమెంటరీ స్కూళ్ళలోమాదిరి. మన యూనివర్సిటీ పరీక్షలెంత వైనంగా జరుగుతున్నాయో, ఈ ఒక్క ఉదాహరణ చాలు. ఇంకొక విచిత్రమేమిటంటే, ఈరోజే జరిగిన ఎకనమిక్ ప్రాబ్లమ్స్ అనే మరొక పరీక్షకు విద్యార్థులు 20 మంది అయితే, పేపర్లు 40 వచ్చాయట. ఎంత దివ్య సుందరమైన ఆబందరాయడమో చూడండి!

ఐతే ప్రిన్సిపాల్‌గారంటారూ, ఇట్లా జరగడం కొత్తేమీకాదని, ఇది యూనివర్సిటీ తప్పు కూడా కాదని అంటారు. విద్యార్థులు దరఖాస్తుల్లో తమ గ్రూప్ సరిగ్గా రాయకపోవడంవల్ల ఈ పొరపాటు జరిగివుంటుందని ఆయనవివరణ, ఇక్కడ పొరపాటు ఎట్లా జరిగిందన్నదికాదు కొన్నైను, ఎందుకు జరిగిందన్నది పాయింటు. అదీసంగతి.

కలెక్టరు- రెండు వేలు!

'కలెక్టరు బాబుగారు రెండువేలలో రథూమని హైదరాబాదు వెళ్ళారన్నారొకమిత్రుడు. కలెక్టరు పరే. హైదరాబాదు వెళ్ళడం వరే; మధ్యలో రెండువేలేమిటయ్యా అంటే. అది కారునెంబరట. బాగానే వుంది. మరి రథూమ్మేమిటయ్యా అంటే. అది ఎర్‌కండిషన్డ్ కారట.

'అలోకి'హామాట్లు కిటుకుకదా: వారిదీ ఈ ఎ. పి ఎస్. 2000 అంబాసిడర్ ఎ.సి. కారు. అందులో కలెక్టరు బాబుగారు 6తేది హైదరాబాదు వెళ్లారని తాత్పర్యం. ఒక్క ఆరోతేదీయేనా, ఈ తొమ్మిది నెలలలో ఆయనెప్పుడు హైదరాబాదు వెళ్లినా రెండువేలే!

బాగానేవుందండి మీరుచెప్పేది ఆయన సాదాసీదా గవర్నమెంటోరి కార్లలోపడి ప్రయాణంచెయ్యాలనా మీ ఉద్దేశం. కాకపోతే బొత్తుగా ఏకాంతమేలేని పాడురైళ్ళలో వెళ్ళమనా? ఏమిటండీమీఅభిప్రాయం?

ఎవరీ కలహభోజనుడు

సూళ్లూరుపేట సమితిరాజు శ్రీ వేనాటి సుబ్బారెడ్డిపేర వచ్చిన ఒక కరపత్రం గూర్చి ఈ సంచికలోనే (5 పేజీలో) ముచ్చటించాము. తాను శ్రీనివాసులురెడ్డి వర్గంలోనే ఉన్నానని: గ్రూపుమారినట్లు జరుగుతున్న ప్రచారం అబద్ధమనిఅందులో ఉంది.

కాని తీరా విచారిస్తే, అది ఆయన ఎప్పుడో నాలుగైదు నెలలక్రితం వేసిన కరపత్రమట. అప్పుడాయన శ్రీనివాసులురెడ్డి వర్గమే; ఇప్పుడు జనార్ధనరెడ్డి వర్గం. అప్పుడది ఎంతనిజమో. ఇప్పుడిదీ అంత నిజమే! ఎవరో కావాలని ఆ పాత కరపత్రాన్ని మళ్ళీ యిప్పుడుఅచ్చువేయించి, మారిన పరిస్థితులను తికమకపెట్టడానికి పంచిపెడుతున్నట్టున్నారు. కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలలో ఎవరో ఈ కలహభోజనుడు?

జనమదుగు హత్య

జనమదుగు పల్లెపాలెంలో 1 తేది సాయంకాలం దండుకృష్ణయ్య అనే 60 యేళ్ల పల్లెకాపును గొడ్డలితో నరికి చంపారు. ఊళ్లో పల్లెకాపుల్లోనే రెండు ముఠాలట -రామయ్యదొక ముఠా అయితే రత్నమ్మది మరొక వర్గమట. రెండు గ్రూపులు అప్పుడప్పుడూ ఘర్షణపడడం మామూలేనట. ఇటీవల పంచాయితీ ఎన్నికల్లో ఈ వైమనస్యాలు మరింత రగుల్కొన్నాయట.

కృష్ణాపాడు ఘర్షణలో మరొకచావు!

కావలి తాలూకా కృష్ణాపాడులో పోయిన్నెల 21 తేది రెండువర్గాలమధ్య జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడిన గోసుల పిచ్చిరెడ్డి (60) పదమూడు రోజులపాటు బ్రతుకుల పోరాటం తర్వాత, మొన్న 4 తేది హాస్పిటల్లో మరణించాడు. ఆనాటి ఘర్షణలో అక్కడికక్కడే చనిపోయిన గోసుల వెంకటసుబ్బారెడ్డి తమ్ముడే ఈ పిచ్చిరెడ్డి.

ఈ కేసులో ముద్దాయిలు చాలామంది ఉన్నట్టుంది. ఐతే యిప్పటికి ఐదుమంది మాత్రం 3 తేది కావలి కోర్టులో హాజరయ్యారు. వాళ్ళు- వేమిరెడ్డి వెంకటనరసారెడ్డి, గోపాలకృష్ణారెడ్డి, ధాకా సుబ్బారెడ్డి, బుర్ల చినమాలకొండయ్య, వాపిపల్లి హరిశ్చంద్రారెడ్డి. వీళ్ళను రిమాండుకు పంపారు.

మరణం

పెంచ్లాయిమెంటు కాలలో ఉన్నతాదికారిగావున్న శ్రీ వి. రాధాకృష్ణారెడ్డి తండ్రి, తోటపల్లిగూడూరు వాసి శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డి స్వర్గస్థుడయ్యారు. —

PRINTING

of

Magazines

Souvenirs

Reports

Books

IN

TELUGU

&

ENGLISH

and

All kinds of

INVITATIONS

Contact:

K. R. Printers

DANDUVARI STREET

(OPP. TOWN HALL;

NELLORE.

వైవిధ్యంవున్న వార్తలకు సునిశిత వ్యాఖ్యలకు

మంచీ చెడు


జాతీయ పక్షపత్రిక త్వరలో ప్రారంభమౌతుంది.

-డి. వసంతమాధవరావు

చీఫ్-ఎడిటరు.

టెలివిజన్లలో సాటిలేనిది ప్రపంచ ఖ్యాతి పొందినది

భారత్ టి. వి.



స్పష్టమైన చిత్రం

సర్వోత్కృష్టమైన ధ్వని విధానం

సమస్యలే లేని పరికరాల పొందిక

భారత్ టి.వి. ప్రత్యేకత



అధికార విక్రేతలు

ప్రకాష్ ఎలక్ట్రానిక్స్

మురళీకృష్ణ భవన్ దగ్గర

ట్రంకురోడ్-నెల్లూరు.

ఫోన్. 3592 పి. పి.



కలర్ ఫోటోగ్రఫీలో

కళాత్మక విలువల గ్రహింపు

అత్యాధునిక విధానాల అకళింపు

శాస్త్రీయ శిక్షణంకోసం

సింగపూర్

పర్యటనకు వెళ్లిన

మా మిత్రుడు

టి. రామచంద్రరావు

పర్యటన విజయవంతం కావాలని

ఫోటోగ్రఫీలో అత్యుత్తమ

విజ్ఞానం ఆర్జించాలని

ఆకాంక్షిస్తున్నాము.

I. ఉదయభాస్కర్ M.Sc.

విమల్ సిల్క్‌హౌస్, మహాత్మా

యూస్‌సాగర్

మురళీ

మురళీ ప్రింటర్సు, నెల్లూరు.

'జమీన్‌రైతు' స్థలం

బెదురుతామా? దిగజారుతామా?

ఓట్లలో 144 సెక్షన్ విధించడాన్ని విమర్శించామట; పట్టాభిషేకంలో రాజకీయాలంటూ పొరబట్టామట. కలెక్టరు హెచ్. కె. బాబుగారు క్రుద్ధులై "జమీన్‌రైతు"మీద విరుచుకపడదలచుకున్నారు. "జమీన్‌రైతు"ను బెదిరించడానికి ఆయనకింకేమీ దొరకలేదు: గిమేలో స్వర్ణోత్సవ సమయాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం మంజూరు చేసిన అర్ధఎకరం స్థలం కనపడింది. దాన్నిరద్దు చేస్తున్నట్లు హుంకరిస్తే 'జమీన్‌రైతు' దాసోహమంటుందని, కాళ్ళ పట్టుని ప్రాధేయపడుతుందని భ్రమపడ్డాడు. ఆ కార్యక్రమానికి కృపి ంచాడు.

పది హేనురోజులనుండి మమ్మలను పార్టీ వ్యతిరేకంగా మాట్లాడింమా వెనికిస్తూంది నూస్టారు టలో రెవెన్యూ మంత్రి కార్యక్రమ సందర్భంలో తాను కలెక్టరుగావుండగా 'జమీన్‌రైతు'కు స్థలం రాదు అని బాబుగారంటు డినారని ఒక సర్పంచ్ మాకుచెప్పాడు రెవెన్యూ మంత్రి రెండుసారి నెల్లూరు ప్రాంతో ర్సవానికి నూస్టారుపేటకు వచ్చిన సందర్భంలో ఒక ఎం. ఎల్. ఏ. మహా... ఒక లిఖిత ... విరోధికి మా ... స్థలాన్నిగూర్చి ఐదు లక్షలు చేస్తుందని అభిర్ణించిచెప్పడం స్వయంగా మా విలేకరి చెవినే పడింది. గతవారంలో కలెక్టరుగారు అకస్మాత్తుగా మంది మార్బలంతో స్టేడియం స్థలానికిపోయి వాటినంతా ... చేశారు. ఆదేసమయంలో కొన్ని స్థానిక పత్రికలు హఠాత్తుగా, అన్నీ ఒకే రకంగా, ఒకమూసలోని వ్రాతలుగా, మా స్థలాన్నిగూర్చి ఆగంగా ప్రకటించాయి. ఇవన్నీ చూటూ, మూస్తున్నపుడు ఏదో కుట్ర పన్నుతుందనే అనుమానం కలుగుతుండినది. అది మొన్న బయటపడింది.

ఏ. సి. సుబ్బారెడ్డి స్టేడియం మాటిని 1 వేది కలెక్టరు ఏర్పాటు చేశారు. కమిటీలోని అధికారులెంతమంది వచ్చారో ఏమో కాని, అనధికార సభ్యులు ఎవిడిని మందిలో ఇద్దరు మాత్రమే హాజరైనారు. స్టేడియం స్థలంనుండి అన్యాక్రాంతం చేయబడిన స్థలాలన్నిటిని రద్దుచేసి, తిరుగా స్టేడియంకే తీసుకోవాలని తీర్మానించారు. తీర్మానం ఏరూపంలో వుందో తెలియదు. కలెక్టరుగారు తీర్మానాన్ని అక్కడ వ్రాయలేదు. మాటింగు పుస్తకం, రికార్డులు అన్నీ క్యాంపుఆపీసుకు తీసుకుపోయారట. ఏ రూపంలోవున్నా, అసలు తీర్మానం అనే దాన్ని వ్రాశారో లేదో తెలియదు.

అన్యాక్రాంతం చేయబడిన స్థలంలోనే పోమశిల గెస్ట్‌హౌస్, పోలీస్ స్టేషన్ వున్నవి ... వున్న స్థలాలు; మ్యూజియం ... కేటాయించబడి, కాంపౌండువాల్ నిర్మింపబడినవున్న స్థలం; వివరన్న 'జమీన్‌రైతు'కిచ్చి జనార్దనరెడ్డిపేర శంకుస్థాపన పలక మున్న స్థలం, మధ్యలో ఇంకో స్థలం- ఇవి ఆ స్థలాలు. జమీన్‌రైతు స్థలం ఖాళీగావుంది; పునాది రాయి సమాధిరాయి కావడం తప్ప. రద్దుచేసినా నష్టం లేదు. కాని పది లక్షలు ఖర్చుపెట్టి కట్టిన సోమశిల గెస్ట్‌హౌస్‌ను పడగొడతారా? స్టేడియం ప్రస్తావనేలేనప్పుడు, 1967లో నిర్మించిన పోలీస్ స్టేషను భవనాన్ని నేలమట్టం చేస్తారా? అట్లనే, స్టేడియం అర్థంలేకుండా కె. సుబ్బారెడ్డి స్థలాన్ని తీసుకొని, ప్రత్యామ్నాయంగా ఒకమూల యిచ్చిన స్థలంలో అతను గుంటలు పూడ్చుకొని, కాంపౌండుగోడ కట్టుకొని స్థిరపడ్డతర్వాత ఆయన్ని స్థానభ్రంశం చేస్తారా? ఎవరిమీదనో కోపంతో కిమోసిరియాలనే ద్వేషంతో విధ్వంసానికి పూనుకోవడం అనాలోచితపు దుందుడుకు చర్య అవుతుంది; ఈ మూర్ఖత్వానికి లోకం నవ్వుతుంది.

ఈస్థలాలన్నిటిని ఒకటి 19-5-81 వ మార్చి మెస స్టేడియంకమిటీ తన ఆమోదాన్ని తెల్పింది. ఆ తీర్మానాన్ని కలెక్టరుగా శ్రీ టి. మునిరత్నం ప్రభుత్వానికి ఎర్గించిన నివేదిక ప్రాకారం. తాను ఒకసారిచేసిన తీర్మానానికి వ్యతిరేకంగా మరొక తీర్మానం చేయడానికి స్టేడియం కమిటీకి అధికారముందా? అది చెల్లుతుందా? తనముందు కలెక్టరుచేసిన పనిని ఇప్పటి కలెక్టరు తిరగదోడడం పనా? పత్యాంపదయమా? ఇవన్నీ రంగానికి రాబోతాయి. రచ్చకెక్కబోతాయి.

ఇక "జమీన్‌రైతు" స్థలం సంగతి: స్వర్ణోత్సవసందర్భంలో గవర్నరు తదితర పెద్దల సమక్షంలో ఆరఎకరాస్థలం ప్రభుత్వం బహూకరిస్తున్నట్లు జనార్దనరెడ్డిగారే శంకుస్థాపనగావించారు; దాన్ని ప్రభుత్వంచేత మంజూరు చేయించడానికి అన్నిదశలలో జనార్దనరెడ్డిగారే శ్రద్ధ వహించారు. శ్రమతీసుకున్నారు; ప్రభుత్వం మంజూరు ఉత్తరువును సైతం జనార్దనరెడ్డిగారే అందజేశారు. దీనివిషయంలో మేము ఏనాడూ తొందరపడలేదు, తపనపడలేదు, తల్లడిల్లిపోలేదు, తపస్సుచేయలేదు; అనాటినుండి ఈనాటి వరకు ఆ స్థలంలో అడుగుకూడా పెట్టలేదు. పేరు "జమీన్‌రైతు"దేకాని, పేసిందంతా జనార్దనరెడ్డి ఆయన కూడా ఏదో వ్యక్తిగత అభిమానంతో చేసింది కాదు; యాభై ఏళ్ళపైచిల్లరి నిర్విరామంగా సేవచేసిన ఒక పత్రికా సంస్థను అభినందన సూచకంగా బహూకరించింది. ఇది బహిరంగంగా జరిగిన వ్యవహారం; కుత్రాలు, కుంభకోణాలకు ఆవసరములేదు, ఆస్కారములేదు.

ఇటువంటి నిజాయితీలో కూడిన స్వచ్ఛ హోరాన్ని అసూయతోనో, ద్వేషంతోనో, మరే కారణంతోనో భంగపరచదలచుకుంటే దానికి విలపడబోము. స్థలం పోతుందనే బెదురులేదు, దానికోసంగా దిగజారడం కాని, దాసోహమనడం కాని వుండదు. ఇటువంటి ప్రలోభాలు మా మార్గానికి అవరోధం కల్పించలేవు. నిష్కల్మష చిత్తంతో, ఆత్మ విశ్వాసంతో చెప్తున్న మాటలివి.

'జమీన్‌రైతు'కు స్థలమివ్వడం అన్యాయమని వాపోతున్న పెద్దమనుష్యులైన పాత్రికేయులు ఎందరో ఇళ్ళస్థలాలకై దరఖాస్తులు పెట్టుకొనివున్నారు. వారు వాటికోసం కలెక్టరు అభిమానానికై తంటాలుపడుతుంటే, కలెక్టరు తనకోసం వారిని వాడుకొంటున్నారు. విచిత్రంగాలేదా ఈ సన్నివేశం?

సభలు

(6వ పేజీ తరువాయి)

పొరబడుతాయట. అందులో ఎన్‌డార్ఫిన్ అనే ఒక పొరవల్ల మనలో స్పర్శజ్ఞానం కల్గుతుందని; హైపోథలామ్స్ అనే పొరవల్ల కోపం, ఉద్రేకం, లైంగికేచ్ఛ, నిద్ర, ఆకలి వగైరాలన్నీ కల్గుతున్నాయని అయన అన్నారు. ఇవన్నీ మెదడు క్రింది భాగంలో ఉంటాయట. దాన్ని పైభాగం అదుపులో పెట్టు దట. అట్లా పెట్టలేకపోవడంవల్లనే ఈ రోగం యిట్లా తగిలబడ్తుందన్నా రాయన.

ఐతే ఇ తకూ మనమధ్లో కొంతమంది తెలివైనవాళ్ళు కొంతమంది తెలివితక్కువవాళ్ళు అనిపి టారే- అందే, అటువంటి తేడమి వుండదన్నారు హెక్ట్ అనెజన్మ్ మానసిక శాస్త్రవేత్త లెవిన్ మనకీయుని మెదడును ఆధివాదం భాగాలుగా విభజించి పరిశీలించాడట. ఐనా ఏమీ తేలలేదట. ఈ విషయమై హెక్ట్ యార్త యొక్క పరిశోధనచేసి, కిదకు ఆ తేడాలేనే లేదని తేల్చాడని; మనం పిల్లలకిచ్చే శిక్షణబట్టి వారి మానసిక వికాసం వుంటుందేకాని, పుట్టుకతో తెలివిగలవారు, తెలివితక్కువ వారు వుండరని అయనన్నారు.

విదేశాలలో మెదడు ఆపరేషన్ (న్యూరోసర్జరీ) మొట్టమొదటగా మున్నూ ఏళ్ళ క్రితం ప్రారంభించింది రామమూర్తిగారేనట. ఈనాడు మనిషి మెదడును గూర్చి అధ్యయనం చేయాల్సింది చాలావుందని; అంతరిక్ష పరిశోధనకంటే ఎక్కువగా వుందని అయనన్నారు.

సభను డా క్టర్ జి. కోటేశ్వరరావు అధ్యక్షించారు. శ్రీ ఆర్. ఎల్. రెడ్డి మద్రాసులోని వాలంటరీ హెల్త్‌సర్వీస్ కేంద్రానికి లక్షరూపాయలు విరాళం ప్రకటించారు.

జిల్లావార్తలు

(6 వ పేజీ తరువాయి)

కారులు కొత్తవి పెట్టించిందేనీ. అందెల్లో తమపనులను చాటుకోవడానికా? అని ప్రశ్నిస్తున్నారు ఒకగ్రామస్థుడు. ఈ ప్రశ్నకు బదులేదీ?

చెన్నూరు వేదిక

గూడూరు తాలూకా చెన్నూరులో, గ్రామమిత్రమండలి ఒక కళావేదికకట్టింది. శ్రీ గూడూరు రాజేశ్వరరెడ్డి దీనికిప్రారంభోత్సవం చేశారు. వేదికను జనీవలయన్స్‌గవర్నర్ శ్రీ పి. వి. కృష్ణయ్య ప్రారంభించారు. డాక్టర్ వై. జె. ప్రభాకరరెడ్డి అధ్యక్షించారు.

ప్రకటన

ఇందువలన యావన్మందికి తెలియజేయునదేమనగా నెల్లూరు తాలూకా కొడవలూరు గ్రామ కాపురస్థుడు మా కక్షిదారుడైన అలకుంట రాగయ్య ఈవలూరుగ్రామంలో సెట్టా నెం. 175 సర్వే నెం 326లో ఎ 1-96 సెంట్లు సొలారెడ్డి చేను అను మాగాణి భూమిని మా కక్షిదారుని నాల్గవ కుమారుడైన అలకుంట కిరయ్య పేరుతో నామార్థం రిజిస్టరు చేయించినారు. మా కక్షిదారునికి ఇంకా ముగ్గురు కుమారులు వున్నారు. మాకక్షిదారుడు అతనికుమారులందరికి వదరు భూమిలో సర్వహక్కులు కలవు. వదరు అలకుంట కిరయ్య మతిస్థిమితలేక వదరు భూమి పరాధీనము చేయునట్లు తెలియవచ్చినది. కాబట్టి వదరు భూమిని ఎవ్వరూ అతనిమాటలు నమ్మి విక్రయించుకోవద్దని, అట్లు చేసుకున్న వదరు పరాధీనము మా కక్షిదారుని అతని ముగ్గురు కుమారులను బద్ధపరచదని తెలుపడమైనది.

-బి. రాఘవాచారి
అడ్వకేటు

నాలుగేండ్లు పూర్తిచేసుకుని ఐదవ సంవత్సరంలో అడుగిడుతున్న

విద్యానికేతన్

ఇంగ్లీషు మాధ్యమ స్కూలు
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థ)
పొగతోట కాలని, నెల్లూరు-4.

అడ్మిషన్లు ప్రారంభం :
10-5-82

క్లాసులు ప్రారంభం :
9-6-82

L. K. G. నుండి
7వ తరగతి వరకు

ప్రత్యేకత
భరతనాట్యం ప్రత్యేకత

కావలెను
ట్రైనింగ్ పొంది అనుభవంగల ఉపాధ్యాయినులు
ఆంగ్లో ఇండియన్ టీచర్లు
ఇంగ్లీషు చక్కగా మాట్లాడగలవారికి ప్రాధాన్యత

అప్లికేషన్లు తీసుకొనుటకు ఆఖరు తేది :
31-5-82

వివరాలకు :
కె. హరినారాయణరెడ్డి
కరెస్పాండెంట్
ఫోన్ : 5634.

సంఘమిత్ర విద్యాలయం

(ఇంగ్లీషు మాధ్యమం స్కూలు)
ఎన్. జి. ఓ. కాలని సమీపం,
నెల్లూరు-4.

మీ చిన్నారి బాలల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత తల్లి పైన తొలి ఉపాధ్యాయుల పైన ఆధారపడి వున్నది.
మా విద్యాలయమందు
3 సం॥లు నిండిన పిల్లలకు
Baby Sitting Classes
5 సం॥ లోపు పిల్లలకు
LKG. UKG.
తరగతులు క్రమశిక్షణతో నిర్వహించి, వారికి మన భాష్య శిక్షణ ఇంటిలెక్చర్ శిక్షణ నిర్వహించి పిల్లలకు తగు శిక్షణ యివ్వబడును.

• • •

చక్కని పోషణ వసతి కలిగి హెచ్చరించదు లేని పిల్లల తల్లిదండ్రులకు ప్రతి మాసాంతమున ప్రత్యేక సమావేశములు

విద్యాలయం పునఃప్రారంభం :
జూన్ 7, 1982

పాఠములు ప్రారంభం :
జూన్ 10, 1982

దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది :
మే 31

1వ తరగతి నుండి
6వ తరగతి వరకు
చేరదలచిన పిల్లలకు
జూన్ 1వ తేది
ప్రవేశ పరీక్ష

సంప్రదించు వేళలు :
ఉ॥ 8 నుండి 10 గం॥
సా॥ 4 నుండి 6 గం॥

దరఖాస్తులకు
జి. లీలావతి M.A;B.L.
కరెస్పాండెంట్

B.Ed; చదివినవారు ట్యూటర్స్ రెసిడెంట్ ట్యూటర్స్‌గా కావలెను.
మే 25 ఇంటర్వ్యూకు నేరుగా రావచ్చును.

అశోక రియల్ ఎస్టేట్ ఏజెన్సీస్

(ఇండ్లు, ఇండ్లస్థలాలు, భూముల వ్యాపారులు)
అశోక్ బిల్డింగ్స్ - ట్రంకురోడ్ - నెల్లూరు.
ఫోన్ : 4621, 4622, 4623, 3405

మా ఇండ్లస్థలాల స్కీము రెండవ డ్రా 7-5-82 ఉదయం 10 గంటలకు డాక్టర్ KSG హెడ్గేవార్‌గారిచే జరుపబడినది. టిక్కెట్ నెం. 50, హెత్తూరి ... (ఇందుకూరు) శ్రీనివాస అగ్రహారం, నెల్లూరు గారికి 23 ప్లాటు వచ్చినది.



టెన్నిస్ యువకిశోరం వివేక్

వినుగుతో కొదమ సింగం ఢీకొంటే ఎట్లా వుంటుందో తెలియదు గాని, రామనాథన్ కృష్ణన్‌తో వివేక్ తలపడడం అంత కంటే తక్కువగా మా త్రం వుండదు. కృష్ణన్ టెన్నిస్ పీరుడైతే, వివేక్ టెన్నిస్ యువకిశోరం. నెల్లూరు మెట్రిస్ క్లబ్ నిర్వహించిన టెన్నిస్‌దోర్న మెంట్స్‌లో పరి పాటిని ప్రేక్షకులు అవక్తితోనే కారు: ఉత్కంఠతో కూడా తిలకించారు.

రెండుపదుల వయస్సయినా నిండక ముందే అంతర్జాతీయ క్రీడాకారుడితో తలపడిన ఈ టెన్నిస్ యువకిశోరం ఎవరోకాదు- మన నెల్లూరీయుడే! మద్రాసు సింప్సన్ కంపెనీలో డిజైన్ జనరల్ మేనేజరుగా వున్నతస్థితిలోవున్న బువ్వావారి శ్రీ కొర్ర గోపాలకృష్ణారెడ్డి కుమారుడు ఈ వివేక్‌కుమారరెడ్డి. అంటే నెల్లూరు భూస్వామి శ్రీ కూకటి కోదండ రామరెడ్డి మనుమడన్నమాట.

టెన్నిస్‌ను 'ఉగ్గుతోపెట్టినవిద్య' అవ వమ్మనో లేదోగాని, వివేక్‌కు టెన్నిస్ అట్లాంటిదే! ఉగ్గుకోకాకపోతే, ఉగతో పెట్టిన అట అది. వివేక్ డాన్‌బాస్కోలో చదువుతుండగా, 1975 లో టెన్నిస్ రాకెట్ పట్టాడు అంటే అప్పుట్నుంచి అది అట్లా అతుక్కుపోయిందనాల్సిందే! తొలిరోజుల్లో తండ్రిగారే నేర్పేవారు. కొన్నాళ్ళకు- తండ్రినిమించిన తనయుడు కావడంవల్లనేమో- తర్వాతి టెన్నిస్ అసోసియేషన్ కోచ్ అంతర పట్రిక్ క్రీడాకారుడు రాబినోవ్ మాన్‌ప్రెడ్ వద్ద శిక్షణపొందాడు. టెన్నిస్‌లో వివేక్‌కు గొప్ప భవిష్యత్తుందని అప్పటికే తెలిసిపోవడంతో, 1976లో అయన్ను అమెరికాకు పంపి మూడువారాలపాటు హెన్రీ వాకమన్ అనే ప్రముఖుడివద్ద శిక్షణ యిప్పించారు గోపాలకృష్ణారెడ్డిగారు.

ఒకవైపు చదువు, మరోవైపు టెన్నిస్- రెండిటిలోనూ వివేక్ గట్టివాడే! గింది

గోరంతదీపం

ఇంజినీరింగ్ కాలేజీలో చదువుతూ టెన్నిస్‌ను వదలకుండా నేరుప్రన్నాడు.

1982 లో సైదాపేటలోజరిగిన టెన్నిస్ పోటీల్లో వివేక్ స్టేట్ చాంపియన్‌షిప్ పొందాడు. 1981 లో, 1982 లో అఖిలభారత అంతర్విశ్వవిద్యాలయ పోటీలలో పెమిపయివల్చడాకా వచ్చాడు. విజయవగరంలో జరిగిన పోటీల్లో కంకర్ కృష్ణన్, బాలసుబ్రహ్మణ్యం వంటి ప్రముఖుల్ని ఓడించి, చాంపియన్‌షిప్‌పొందాడు. భోపాల్ పోటీల్లోకూడా నెగ్గి, మధ్యప్రదేశ్

—కొరవ 10 పేజీలో

ఫాక్‌లాండ్స్‌కై ఇంత ఆర్భాటమా?

చుండి జగన్నాథం

తెవరి ఇసుమున కైలండు దీయవచ్చు, తిరిగి కుందేటికొమ్ము పాధించవచ్చు, దవిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చు, వేరి మూర్ఖులమనసు రంజింప రాదు: భర్తృహరి.

ప్రపంచంలో గొప్పగొప్ప పెత్తనాలు చేసే పరిపాలకులు మూర్ఖులైనపుడు ఏమి జరగవలెనో అదేజరుగుతున్నది. ఫాక్‌లాండ్స్‌వంటి ప్రదేశంకోసం, ఈరోజుల్లో ఇంత అర్భాటం జరగవలసిన పనిలేదు. అక్కడేవైనా భూగర్భనిక్షేపాలు మున్ముందు లభించేటట్లుంటే, వలుగురు కలిసి లోకప్రయోజనంకోసం వాటిని పమకూర్చవచ్చు. కలహించి, ఈనాడు ఏరాజ్యం ఏమిసాధించలేదు. ఇది తెలిసికూడా వెనకటిగుణాలు మానలేకపోతున్నారు పట్టాభిషిక్తులైనవారు. ఐక్యరాజ్యసమితిలోని బుద్ధిమంతులు, ప్రజాహితైషులు గట్టిగా ఈ విషయాన్నిగూర్చి ఆలోచించవలసిన సమయం వచ్చింది. కూపస్థమండూకాలుగా ప్రజలు ఎక్కడి కక్కడ విల్చిపోవడమా లేక వలుగురు కలిసి ముందడుగు వేసుకుంటూపోవడమా అనేది అత్యవసరమైన సమస్యగా పరిణమించింది.

అర్జెంటైనా-బ్రిటిష్ సీమల తగాదా తీర్చడానికి వెళ్ళి అమెరికన్లు అంగ్లేయుల వైపుకుతిరిగివారు. అర్జెంటైనా ఒకప్పుడు పచ్చిఫాసిస్టు, నేడు పిచ్చిఫాసిస్టు. కాగా యాంటీ - కమ్యూనిస్టు (కమ్యూనిజానికి ప్రబలవిరోధి)అయినా అర్జెంటైనావైపుకు రష్యన్లమొగ్గు! పిచ్చాపత్రికలోని వారి ప్రవర్తన ఇంతకంటె నయంకదా! ఇదీ మన స్థితి.

o o o

శ్రీలంక బౌద్ధుల దేశం - మనదేశం హిందూదేశం అనట్లుగానే మనదేశం నుంచే ప్రచారకులైన కార్యకర్తలు ఆ సీమకు వెళ్ళి బౌద్ధాన్ని వ్యాపింపజేశారు. చైనాకూ, టిబెట్టుకూ, ఇంకా కొన్ని దేశాలకు మనదేశం నుంచే బౌద్ధం వెళ్ళింది. ఐనప్పటికీ మన హిందూదేశంలో ఇతర మతాలు వర్ధిల్లినట్లే శ్రీలంకలో తదితర సీమలలో బౌద్ధం కాక ఇతర మతాలు ప్రవేశించినవి. క్రియాస్రవం విశ్రంగా బౌద్ధంలో కలిసిపోయింది. శ్రీలంకలోని సింహళ నివాసులకు నామధ్యాంలలో మొదటి భాగాలు క్రియాస్రవం, వారవలం వించేది బౌద్ధం.

ప్రపంచంలోని ఇతర సీమలలో, ఖండాంతర సీమలలో, ముఖ్యంగా మన దేశంతో సంబంధాలు కలిసిన తర్వాత హైందవానికి శ్రీలంకలో ప్రముఖ స్థానం దొరికింది. తమిళనాడు వెళ్ళిన శ్రీలంక వాసులందరు హైందవులేగదా! కొందరు ముస్లిములు, క్రియాస్రవులువుండవచ్చును.

అందువలన, బౌద్ధ సీమ అనండె శ్రీలంక తన రాజధానిలో ప్రపంచ హైందవ మహా సమావేశాన్ని జరిపించడానికి తోడ్పడంలో ఆశ్చర్యంలేదు. సర్వధర్మ సమానత్వము, విభిన్న మతాల సహజీవనం సర్వసామాన్యమైన వాగరిక లక్షణాలుగా ఏకపిస్తూ వున్నవి.

ఈ పాటికి ఆ సమావేశం ముగిసి వుంటుంది. ఆరంభంలో హైందవ శాశ్వత హేమా హేమీలంతా శ్రీహైందవంలోని విశిష్టమైన లక్షణాలను ప్రశంసా పూర్వకంగా వర్ణించినారు. పిమ్మట, లోపాలను గురించే ముఖ్యంగా ఇతర మతాల కూటములు చేసే సేవలతో పోల్చిచూస్తే వున్న లోపాలను గురించి పేర్కొన్నారు. శ్రీలంకలోని మంత్రులు సమావేశంలో పాల్గొని ప్రోత్సహించారు.

ఇక రేపు శ్రీలంకలో ప్రపంచ బౌద్ధ మహా సమావేశం జరుగుతుంది. క్రయిస్తవులలో కాతలిక్కులు- ప్రాటెస్టెంట్లు కలిసి మహా సమ్మేళనాలు త్వరలో జరిపినా జరపవచ్చును. ముస్లిముల ప్రపంచ సమావేశాలు ఎన్నోదశాబ్దాలుగా జరుగుతూనే వున్నవి.

ఎవరకు ఈ మతాలన్నీ మానవధర్మ సాగరంలో కలిసిపోతేనే మానవాళికి అభ్యుదయం కలుగుతుంది.

అంతరంగికంగా ఈ మతాలలో విడుస్తావారాలను తొలగించే ఉద్యమాల అవసరంకూడా వున్నది, ఈదృష్టితో రాజారామమోహనరాయ్, దయానంద సరస్వతి, రామకృష్ణ పరమహంస వేసిన సేవ అనన్య సామాన్యం.

—కొరవ 10 పేజీలో

"Ex – Military Anglo Indian Gentleman Seeks decent Enployment having good Knowledge in English and in Correspondence willing to be tutor for Boys or girls in English above 7th Class also willing to be campanion to invalids.

– Contact –

ADVT BOX No. 320

C/o Zamin Ryot, Nellore.



మంచి టి. వి. కి - మంచి తరుణము

భారతదేశంలో అత్యధికముగా అమ్మబడుతున్న

Weston TV

కలర్ టి. వి. లు మరియు బ్లాక్ & వైట్ టి. వి. లు

ఇప్పుడు నెల్లూరు పురజనులకు అందుబాటులో వున్నవి



నెల్లూరు జిల్లాకు అధీకృత డీలర్లు :

వినయ్ ఎలక్ట్రానిక్స్

నెల్లూరు 524 003. (ఆర్. టి. సి. బస్టాండువద్ద)

అధునిక సాంకేతిక శిక్షణ పొందినవారిచే టెలివిజన్ సర్వీస్ మా ప్రత్యేకత.

ఇన్‌సాట్ - 1ఎ

తుఫానును హెచ్చరిస్తుంది! పోస్టల్ సౌకర్యాలలో గొప్పమార్పులు తెస్తుంది! రేడియో, టి. వి. ప్రసారాల్లో కొత్త సౌకర్యం! వైద్య చికిత్సలోనూ ఉపయోగిస్తుంది!

(పోయినవారం కొరవ)

1978 జూలైలో భారతప్రభుత్వం అమెరికాలోని ఫోర్డ్ ఏరోస్పేస్ కమ్యూనికేషన్ సంస్థతో చేసుకున్న ఒప్పందం ప్రకారం, ఆ సంస్థచేత ఇన్‌సాట్ ఉపగ్రహం నిర్మింపబడింది. దీని నిర్మాణ పథకం భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థవారు మనదేశపు అవసరాలను దృష్టిలోవుంచుకని రూపొందించారు. ఈ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రయోగించడానికికూడా అమెరికా ప్రభుత్వంతో మన ప్రభుత్వం 1978 లోనే ఒప్పందం చేసుకున్నది. ప్రయోగించిన తర్వాత దాదాపు ఏడేళ్ళు ఈ ఉపగ్రహం పనిచేస్తుంది. ఇది భూమికి సుమారు 36000 కి మీ. ఎత్తున తన కక్ష్యలో పరిభ్రమిస్తుంది దీని పరిభ్రమణ వేగం, భూమి తనచుట్టూ తాను తిరిగేవేగం ఒకటేకావడం వల్ల భూమి దృష్ట్యా యిది స్థిరంగా వున్నట్టు కనిపిస్తుంది ఈ ఉపగ్రహ చలనాన్ని, పనిచేసేతీరును గమనించేందుకు, అవసరమైనపుడు సర్దుబాట్లు చేసేందుకు కర్నాటకరాష్ట్రంలోని హసన్‌వద్ద మాస్టర్

ఎ. సాంబప్రసాద్
అహమ్మదాబాద్

కంట్రోల్ ఫెసిలిటీని.అంతరిక్షపరిశోధనా సంస్థవారు సిద్ధంచేశారు. ఇదికాక మరొక ఏడు చోట్ల, ఉపగ్రహానికి సమాచారాన్ని సంకేతాలరూపంలో పంపడానికీ, తిరిగి గ్రహించడానికీ భూతల కేంద్రాలుకూడా నెలకొల్పబడ్డాయి. ఇన్‌సాట్ అమెరికాలోని కేప్ కానెవెరాల్‌నుండి అంతరిక్షంలోకి ప్రయోగింపబడింది. ప్రయోగించిన నెలకు యిది తన పనులు నిర్వర్తించడం ప్రారంభిస్తుంది. మొదటిసారిగా ప్రభుత్వ సంస్థ న్యూయిండియా అస్యూరెన్సు కంపెనీ ఈ ఉపగ్రహాన్ని దాదాపు 70 మిలియన్ల డాలర్లకు బీమా చేసింది.

ఇన్‌సాట్ - 1ఎ అని పిలువబడుతున్న ఈ ఉపగ్రహం, అంతరిక్షంలో వుండే టెలిఫోన్ ఎక్స్చేంజిగానూ, టెలివిజన్, రేడియో రిలేకేంద్రంగానూ, సమాచారాన్ని రిలేచేసేకేంద్రంగానూ, వాతావరణ కేంద్రంగానూ పని చేస్తుంది.

మనదేశంలో 29 నగరాల్లోని టెలిఫోన్ కేంద్రాలు ఉపగ్రహంతో కలుపబడతాయి (భూతలకేంద్రాలద్వారా) అంటే ప్రతినగరమూ మరొకదానితో తీగలు, మైక్రో వేవ్ అవసరంలేకుండా కలుపబడతాయి. దాదాపు 8000 టెలిఫోన్ సర్క్యూట్లనుండి వచ్చే సంభాషణలను ఒకేసారి నిర్వహించగలశక్తి ఉపగ్రహంలో వుంటుంది. ఇందువల్ల మొదట్లో టెలిఫోన్ పనిచేసేపద్ధతిలో విపరీతమైన వేగం వస్తుంది. కాలక్రమాన వాటికయ్యే ఖర్చు చాలవరకు తగ్గిపోతుంది.

ఇప్పటివరకు టెలివిజన్ కేంద్రాలున్న నగర పరిసరాలకు మాత్రమే పరిమితమైన టెలివిజన్ ప్రసారాలు దేశంలోని అన్నిప్రాంతాలకు అందుబాటులోకి వస్తాయి కొన్ని భూతల కేంద్రాలనుండి టి వి కార్యక్రమాలను సంకేతాల రూపంలో ఉపగ్రహానికి పంపుతారు. ఉపగ్రహం వాటిని గ్రహించి తిరిగి భూమి వైపుకు ప్రసారంచేస్తుంది. వీటిని దేశంలోని అన్ని టి. వి కేంద్రాలు గ్రహించి

—కొరవ 12 పేజీలో

టెన్నిస్

జాతీయ స్థాయిలో పోటీలు జరిపిన మెక్లీన్స్‌క్లబ్బా- శెభాష్!

క్రిందటి నెల 19 నుండి 25 తేది దాకా జరిగిన టెన్నిస్ పోటీలలో, ఇలంగోవన్ రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పొందినవాడు; ఇలంగోవన్ కేరళీయుడు.

ఛాంపియన్‌షిప్ సాధించటమొక్కటే ఇలంగోవన్ ప్రత్యేకత కాదు: ఆతనుఆడిన ప్రతి ఆటనూ ప్రేక్షకులు రెప్పవాల్చకుండా చూశారంటే, ఇక అతని ప్రతిభ ఎంతటిదో ఊహించుకోవచ్చు. ఒక్క ఇలంగోవనే కాదు, ఆ వారం రోజులపాటు జరిగిన టెన్నిస్ పోటీలన్నీ ఉత్సాహంగానూ, ఉద్వేగంగానూ జరిగాయి: టెన్నిస్ ప్రియుల కరువుతీర్చాయి.

పేరుకి రాష్ట్రఛాంపియన్‌షిప్ పోటీలే అయినా, జాతీయస్థాయిలో జరిగిన పోటీలివి. జాతీయస్థాయి ఆటగాళ్ళందరూ ఈ పోటీలలో పాల్గొన్నారు.

తొలిరౌండ్స్‌లో ఎక్కువగా నెల్లూరీయులు పాల్గొన్నారు ఓపెనింగ్ మ్యాచ్, నెల్లూరు క్రీడాకారుడు సుధాకరరావు, బీహారీయుడు ఎన్. ఎం. రావుల మధ్య జరిగింది సుధాకర్ బాగా ఆడినా, 9-6 స్కోరుతో ఓడిపోయాడు. రెండవరోజు ఆటలో శివప్రసాద్, పి. ఎన్. మిశ్రా మధ్య జరిగిన పోటీ ఆసక్తిదాయకంగా వున్నది.

మూడవ రోజుఆటల్లో వెస్పుకోటగింది, పురుషుల సింగిల్స్‌లో సేలంకు చెందిన నరేంద్రన్, బెంగుళూరీయుడు టి బసవప్ప మధ్య పోటీ. ఊపిరి బిగపట్టుకొని చూడాల్సివచ్చిన ఈ పోటీలో నరేంద్రన్ గెల్చాడు.

పురుషుల సింగిల్స్‌లో నెల్లూరు యువకుడు వివేక్ రెడ్డి క్వార్టర్ ఫైనల్స్ వరకు రాగల్గాడు. ఐతే, బాలసుబ్రహ్మణ్యం చేతిలో ఓడిపోయాడు. సింగిల్స్ సెమి ఫైనల్స్ లో ఇలాంగోవన్, బాలసుబ్రహ్మణ్యం మధ్య పోటీ. బాలు ఏడుపల్లకో ఆటమీద దృష్టిని కేంద్రీకరించలేకపోవడంవల్ల, ఆట చప్పగా జరిగింది. ఇలాంగోవన్ 6-3, 6-0 స్కోరుతో ఫైనల్స్ చేరాడు. రెండవ సెమీఫైనల్స్ మ్యాచ్ శంకర్ కృష్ణన్, సోమనాథుల మధ్య జరిగింది. శంకర్ 6-3, 6-3 స్కోరుతో ఫైనల్స్‌కు అర్హత పొందాడు.

పురుషుల డబుల్స్ సెమీ ఫైనల్స్‌లో ప్రియదర్శి,రఘురామ్: ఇల్యాస్‌హుస్సేన్, టి. చంద్రశేఖర్ జంటలు గెలుపొంది. ఫైనల్స్ చేరాయి. ఫైనల్స్‌లో ప్రియదర్శి, రఘురామ్ జంట 6-0, 6-2 స్కోరుతో టైటిల్ సాధించింది.



విజేతలు- విద్యాప్రియ, ఇలంగోవన్

జూనియర్స్ సింగిల్స్‌లో కర్ణాటకకు చెందిన దినేష్ రెడ్డి, మద్రాసు క్రీడాకారుడు మనోహర్ నాయర్ మీద 6-3 6-4 స్కోరుతో గెలుపొంది, విజేతయ్యాడు. డబుల్స్‌లోకూడా దినేష్, సురేష్ జంట

—కొరవ 12 పేజీలో

శ్రమయేవ జయతే

నూతన సాంఘిక ఆర్థిక వ్యవస్థను నెలకొల్పేందుకు చేస్తున్న కృషిలో మన ప్రధాని ఇచ్చిన ఈ పిలుపు కష్టించి పనిచేయడానికి వున్న ప్రాముఖ్యతను నొక్కి చెపుతున్నది.

పారిశ్రామిక ఉత్పత్తిని పెంచడంలో ఆంధ్రప్రదేశ్ కార్మికులు ఎవరికీ తీసిపోని విధంగా కృషి చేస్తున్నారు. కార్మికులకు సౌకర్యాలు కల్పించడంలోనూ, పనిచేయడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించడంలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్విరామ కృషి చేస్తున్నది.

కార్మికులకు కనీసవేతనాల చట్టాన్ని అమలువర్చడంలో మన రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తున్నది. రాష్ట్రంలోని 39 ఉపాధి కల్పన రంగాలను ఈ చట్టం పరిధిలోకి తీసుకురావడం జరిగింది.

కార్మికులకు యాజమాన్యంలో ప్రాతినిధ్యం కల్పించే పథకంలో భాగంగా మూడు వందల మంది కాని అంతకంటే ఎక్కువమందికాని కార్మికులు పనిచేసే పరిశ్రమలలో వివిధ విభాగాలు, కర్మాగార స్థాయిలలో కౌన్సిళ్ళు ఏర్పాటు చేశారు.

పారిశ్రామిక కార్మికుల గృహనిర్మాణ పథకం ప్రభుత్వం సహృదితో అమలు జరుగుతున్నది. కార్మికుల గృహవసతికోసం రాష్ట్రంలో ఐదవ ప్రణాళికాంతానికి 5243 గృహాలు నిర్మించారు. 1979-80 సంవత్సరాంతానికి 5417 ఇళ్ళు నిర్మించారు. వీటి నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం, పరిశ్రమల యజమానులు, సహకార సంస్థలు సహాయాన్ని అందజేశాయి.

కార్మికులకు వినోదాన్ని, విద్యాసౌకర్యాలను సమకూర్చేందుకు రాష్ట్రంలో 13 కార్మిక సంక్షేమ కేంద్రాలు పనిచేస్తున్నాయి.

కార్మికుల ప్రయోజనం కోసం పఠన మందిరాలు, గ్రంథాలయాలు, క్రీడలు, వినోదయాత్రలు, పర్యటనలు, వ్యాక్తి వికాస శిక్షణ వంటి సంక్షేమ పథకాలు చేపట్టేందుకోసం ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధిని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించారు.

ఆంధ్రప్రదేశ్‌లో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు జరుపుతున్నది.

కార్మికులు అనేక సౌకర్యాలు పొందుతున్నారు.

డైరెక్టరు, సమాచార, పౌరసంబంధ శాఖ : హైదరాబాదు. నెం. 6

'నైసరి' కానిటరీ వేర్ : జర్మనివారి సహకారంతో తయారైనది స్వచ్ఛమైన తెలుపు, అద్దము వంటి నునుపు కలది, 25% డిస్కౌంట్‌తో లభించును.

బిపిటి గ్లేజ్డు టైల్స్ : అతి తక్కువ ధరలో మంచి క్వాలిటీగల బిపిటి గ్లేజ్డ్ టైల్సుతో కిచెన్, బాత్ రూమ్‌లను డెకొరేట్ చేయండి.

వివిధ రకముల ప్లయివుడ్, సన్‌మైకా సరసమైన రేట్లకు లభించును.

హోలీవుడ్ సన్‌మైకా. ఇండెకారు రూ. 6-75

ఎ. వెంకటేశ్వర్లు అండ్ సన్స్
ట్రంకురోడ్ — నెల్లూరు.
ఫోన్ : 5002



న్యూ మోడల్ ప్రెస్టీజ్ ప్రెషర్ కుక్కర్లు

బాబు ఎలక్ట్రానిక్స్
నెల్లూరు

ఆరంభశూరత్వం- అరచేత వైకుంఠం!

జిల్లాలో వ్యవసాయ మార్కెట్ యార్డులు నాలుగేళ్లయినా ఇప్పటికింకా ఉన్నవి బోర్డులే!



మొండిగోడలలో నెల్లూరు మార్కెట్ యార్డు

'ఏత్రవర్తిసేని శవపూజలేలయా' అని తరతరాలకు యుగయుగాలకు పనికొచ్చే మాట అనిపోయారు ఏ మన మహాకవి. మహా ఘనతవహించిన మ రా రా శ్రీ వర్ధమానస్వాములు తలపెట్టి తూటుగారి పోతున్న అమాంబాపతు కార్యక్రమాలను చూస్తుంటే, ఆ వేమనమాత్రి ప దే ప దే మననం చేసుకోవల్సివస్తుంది.

ఆనుదిన్య ఏలినవారికిఎందుకో హఠాత్తుగా రైతుమీదకనికరంకల్గింది. పండించిన ధాన్యాన్ని సరైనసమయంలో,సరైన ధరకు అమ్ముకోలేక, దళారీల ధూర్త వ్యూహాలకు బలైపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలనే ఆదుర్దాతో జిల్లాల్లో అక్కడక్కడా మార్కెట్ యార్డులనేవి కట్టాలని నిర్ణయించింది. పంకల్పం బాగానేవుంది; పథకమూ బాగానేవుంది. మార్కెట్ యార్డుకు 20 కి.మీ పరిధిలో ఎవ్వాపారి ధాన్యం కొనుగోళ్ళుచెయ్యకూడదని; రైతులందరూ మార్కెట్‌యార్డ్‌కే తన పంటను తేర్చి, అక్కడినుంచే అమ్మకాలు జరుపుకోవాలని ప్రభుత్వం నిర్దేశించింది. దీనివల్ల దళారీల వెడద బాలవరకు తప్పిపోయే మాట వాస్తవమేగాని, అసలింతదాకా వచ్చిన మార్కెటుయార్డనే వస్తువు ఎట్లా వుంటుందో రైతుకంటబడలేదే! మరి ఏమి ప్రయోజనం ఈ ఉత్తుత్తి పథకాలవల్ల?

1978 లో ప్రారంభించారీపథకం. నెల్లూరుజిల్లాలో తొమ్మిది యార్డులు కట్టాలని నిర్ణయం. అవి- నెల్లూరు,కోవూరు, కావలి, గూడూరు, రాపూరు, సూళ్ళూరుపేట, ఆత్మకూరు, వెంకటగిరి, ఆలంతపాడు. పెంటనే కమిటీలు గిమిటీలు ఏర్పడడం, అధ్యక్షాదులు ఎన్నికకావడం వగైరా తతంగమంతా యథావిధిగా జరిగిపోయిందికూడా!

నెల్లూరులో మార్కెట్‌యార్డు నిర్మాణానికి 22 ఎకరాలా 9 సెంట్ల స్థలం

చిక్కామొక్కా!

సేకరించారు- నవాబుపేట ఎవరన్న, రాజా పాళెం వెళ్లేదోవలో! అది అన్నిగ్రామాలకూ అందుబాటుగా వుంటుందా లేదా అన్నది ఆలోచించి. స్థలం సేకరించడం శంకుస్థాపనాదితంతు పహాస్రీయంగా జర

—కొరవ 9 పేజీలో

జనార్ధనరెడ్డి వర్గంలో సూళ్ళూరుపేట సమితిరాజు?

వారమైనా తిరక్కముందే శ్రీ జనార్ధన రెడ్డి మళ్లీ జిల్లాకు, మళ్లీ అదే సూళ్లూరు పేటకు వచ్చారండే. అందులో విశేషం లేకపోలేదు. పెద్దవిశేషమే- రాజకీయ విశేషమేవుంది. దానికిముందు అధికారిక కార్యక్రమాల ముచ్చట్లు వినండి—

పునాదిరాళ్ళు అనాదిరాళ్ళుగా, కొండాకోవెలమాదిరాళ్లగా, మారిపోతున్న ఈ దేశంలో, ఒక ఎక్ట్రికల్‌పవర్ స్టేషన్ 42 రోజుల్లో-అక్షరాలా పదిహేడు రోజులలో-పూర్తయిందంటే, అది నిజంగా అత్యద్భుతమేనవాలి. ఈ అద్భుతాన్ని సృష్టించిన ఘనత ఆం.ప్ర. విద్యుచ్ఛక్తి బోర్డుది. సూళ్ళూరుపేట పవర్ హౌస్ వద్ద మొన్న 1 తేది విద్యుత్‌మంత్రి శ్రీ జనార్ధనరెడ్డి ప్రారంభించిన 220 కె.వి. పవర్‌స్టేషన్ గిన్నీస్ బుక్‌లోకి ఎక్కుదగినంత ప్రపంచవింత! కోటి 50 లక్షలు ఖర్చుతో నిర్మించిన ఈపవర్‌స్టేషన్ ముఖ్యంగా చిత్తూరుజిల్లాలో విద్యుత్ అవసరాలను అదుకోవేదే అయినా, మనజిల్లాలో సూళ్ళూరుపేట, నాయుడుపేట తాలూకాలు, శ్రీహరికోట వగైరా ప్రాంతాలలో కూడా ఓల్టేజిని క్రమబద్ధంచేసి మెరుగుపరుస్తుందట.

ఈ సభను విద్యుత్‌బోర్డు వైస్ చైర్మన్ శ్రీ జె.వి. ముర్రే అధ్యక్షత వహించి, హోమకిలలో 40 మెగావాట్ల జలవిద్యుత్ కేంద్రాన్ని స్థాపించే ఆలోచనవుందని; దాన్ని పరిశీలించడానికి తానువెళ్తున్నానని అన్నారు; నెల్లూరు ధర్మల్‌స్టేషన్ జూన్‌లో పునఃప్రారంభంకాగలదనీ అన్నారు. మరొక బోర్డు సభ్యుడు శ్రీ ఇ. జనవరాజు, చిత్తూరు జిల్లా నగరి శాసనసభ్యుడు శ్రీ వెంగారెడ్డి తదితరులు ప్రసంగించిన తర్వాత —

విద్యుత్ మంత్రి శ్రీ జనార్ధనరెడ్డి రైతులకు విద్యుత్ సరఫరా మెరుగు చేయడానికి కృషి చేస్తామని, చాలామంది రైతులు కోళ్ళఫారాలు పెట్టున్నారుకాబట్టి వెయ్యి కోళ్ళున్న ఫారాలకు, చేపల పెంపకానికి కరెంటు చార్జీలు వ్యవసాయ కనెక్షన్ రేటు లెక్కన విధించాలని నిర్ణయించామని తెలియచేశారు. ఇది కొంత మేలే! రాష్ట్ర ఆర్థికస్థితి మెరుగు పడ్డప్పుడు కరెంటు చార్జీలన్నవేలేకుండా ఉచితంగా సరఫరా చేయాలనే తలంపు ప్రభుత్వానికుందని అయనన్నారు. ఎప్పటికో ఆ మధినం! విద్యుద్యోగంలో నవ్‌స్టేషన్ నిర్మించిన విద్యుదుద్యోగులను ఆయన అభినందించాడు. మనం కూడా అభినందిద్దాం.

దీనికిముందు శ్రీ జనార్ధనరెడ్డి సూళ్ళూరుపేటలో రెండు లక్షలతో నిర్మించబోయే షాపింగ్ కాంప్లెక్స్‌కు పునాదిరాయి వేశారు. ఆ సందర్భంగా జరిగినసభలో సూళ్ళూరుపేట సమితిరాజా శ్రీ వేనాటి సుబ్బారెడ్డికూడా పాల్గొనడం విశేషం. అంతకంటే విశేషం జనార్ధనరెడ్డి గారు ఆయన్ను మరీమరీ అభినందిస్తూ ప్రసంగించడం; అంతకన్నా మరీవిశేషం సుబ్బారెడ్డిగారు తనఊరు మావళ్లపాడులో మంత్రికి పద్రపోపేతమైన విందుభోజనం ఏర్పాటుచేసి,బ్రహ్మాండమైనపూలమాలలు వేయడం. ఈ విశేషాలన్నీ కలుపుకొంటే, తేలేదేమిటో మీరిదివరకే ఊహించి వుంటారు. ఐనా చెప్పడం మా ధర్మం.

సమితి ఎన్నికల్లో వల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి అభ్యర్థిగా పోటీచేసి, జనార్ధనరెడ్డి అభ్యర్థిని, ఎం. ఎల్. ఎ. అభ్యర్థిని ఓడించి, సమితి అధ్యక్షుడైన శ్రీ వేనాటి సుబ్బారెడ్డి జనార్ధనరెడ్డివర్గంలో చేరిపోయిన 'శుభసందర్భం' అది. అదీ సంగతి!

(ఇదిట్లావుంటే నిన్న 6 తేది వేనాటి సుబ్బారెడ్డి పేర ఒక కరపత్రం అందింది. అందులో "నేను 1967 నుండి శ్రీ వల్లపరెడ్డివారితోవున్నిహితసంబంధాలు ఏర్పరుచుకొన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ నాటికి నేను వల్లపరెడ్డి వర్గీయుడనే, ఇప్పటికి వర్గాలు మారలేదు, మార్చవలసిన అవసరం నాకు లేదు" అనడమేకాక, 'కాసనసభ్యుడుపిట్ల వెంకట సుబ్బయ్య వర్గాలు మార్చినట్లు నేను మార్చలేవ' ని కూడా రాశారు దీని కావమేమిటో, ఈ తిరకాసేమిటో తెలియడం లేదు!)

సూళ్ళూరుపేటకు ముందు నాయుడుపేటలో 500 మందికి యాళ్ల స్థలాలకు పట్టాలిచ్చారు మంత్రి. అది వరా మామూలు కార్యక్రమమే!

2 తేది వాకాడు తాలూకా- వాకాడు మట్టుప్రక్కలగ్రామాలలో ప్రారంభోత్సవ, శంకుస్థాపనాది తంతులతోమొత్తెగాని, ఆరోజు సాయంత్రం విద్యానగర్ ఇంజనీరింగు కాలేజి వార్షికోత్సవం మాత్రం చూడదగిన వేడుక.

విద్యానగర్ ఆర్ట్స్ కాలేజికి అరమైలు దూరంలో, ఒకప్పుడు అడవిగా వుండిన ప్రాంతంలో ఇప్పుడు రూపుదిద్దుకొంటున్న ఈ ఇంజనీరింగు కాలేజి ప్రత్యేకత -

జిల్లాలో మంత్రులు

చక్కటి భవనాలు, ప్రశాంతమైన వాతావరణం కాదు, ఉన్నత ప్రమాణాలు, ఉత్తమ క్రమశిక్షణ ధ్యేయంగా ఈపరిపోసుకొంటున్న ఈ కాలేజి విద్యానగర్‌ను

—కొరవ 13వ పేజీలో

FSTD : 1978
GRAMS : SURE PASS
PHONES : I.T.I. 5569 RESI 3738

శ్రీ సర్వోదయా ఐ. టి ఐ.

(భారతప్రభుత్వ అనుమతి పొందిన సంస్థ)

బారకాసు : : నెల్లూరు-524001.

డ్రాప్స్‌మెన్ సివిల్, మెకానికల్, ఫిట్టరు, రేడియో అండ్ టి వి., రెఫ్రిజిరేషన్ మరియు ఎర్‌కండిషన్, మోటారుమెకానిక్, ఎలక్ట్రీషియన్ మరియు ఎలక్ట్రానిక్స్ కోర్సులలో అడ్మిషన్లు జరుగుతున్నవి.

ప్రాస్పెక్టస్ రు. 5-00

కాలేరియన్ వొమ్మిన ముద్రహ్మణ్యం.
ప్రిన్సిపాల్

శివశక్తి ఎలక్ట్రానిక్స్


విజయలతా షాపింగ్ కాంప్లెక్స్ – సుబేదారుపేట
కనకమహల్‌రోడ్, (పెట్రోల్‌బంకు ప్రక్కన)
నెల్లూరు-1

శుభారంభ సందర్భముగా 10-5-82 వరకు
సర్వీసింగ్ ఉచితము

మోనో - స్టీరియో రికార్డింగ్, టేపు రికార్డర్లు
రేడియోలు, ట్రాన్సిస్టర్లు
గ్యారంటీగా రిపేరు చేయబడును.

సౌండ్‌ట్రాక్ ఫిలిమ్ స్టోరీలు మరియు తెలుగు హిందీ, క్లాసికల్ సంస్కృతం, తమిళ్, కన్నడ, మళయాళం, ఉర్దు, ఇంగ్లీషు ఫ్రీ రికార్డింగ్ క్యాసెట్స్ లభించును. రికార్డింగ్ చేయబడును.

క్యాసెట్స్ అద్దెకు యివ్వబడును.
లైబ్రరీ వసుపాయం కలదు.



ఆత్మకూరు స్వాహా ఆరోపణ- ఉపాధ్యాయినుల గోడు!

ఆత్మకూరు ఎ. సి. మెమోరియల్ అప్పర్ ప్రైమరీస్కూలు టీచర్లకు జీతాలు ఇవ్వకుండా ఎగ్గొట్టాలని కమిటీ కార్యదర్శిని ప్రయత్నిస్తూందట - వారు లబో దిబోమంటున్నారు.

ఈ స్కూలుకమిటీ వద్యులు, టీచర్లు అందరూ స్త్రీలే. శ్రీమతి కె. సరోజనమ్మ కమిటీకి కార్యదర్శిని; ఆమె కాపురం కావలిలోనట!

ఆమె, టీచర్లకు నెలకు రూ 150 లు యిచ్చి పూర్తిజీతానికి అక్విటెన్సు తీసుకొనేదట; ఇటీవల గ్రాంటు తెప్పించడానికి ఖర్చులకని, టీచర్ల దగ్గర 16 వేలు వసూలుచేసిందట. గ్రాంటు కూడా-28 వేలు-వచ్చిందట. అయితే ఆ గ్రాంటుమొత్తం తను తీసుకొంటానని, టీచర్లకు మామూలుగా జీతంయిస్తానని చెప్తున్నదట; ఈవిషయం బయటకు పొక్కితే మీ ఉద్యోగాలు ఖాళీ అనికూడా బెదిరించిందట

ఆ టీచర్లు ఈ అన్యాయం గురించి గ్రామస్థులకు చెప్పుకొని ఒక స్టేట్‌మెంట్ రాశిచ్చారట.

జిల్లావార్తలు

అగ్రాంటు ఇప్పుడు డి. ఇ. ఒ. దగ్గర వుంది; అయినేన్యాయంగాదగ్గరుండిటీచర్లకు పంపకంచేస్తే ఏగొడవా వుండదుగదా?

దాగదం రోడ్డు గోడు

రాపూరు సమితికి చెందిన దాగదం రోడ్డులో రెండు కిలోమీటర్ల దూరం గులక, కంకర తోలివున్నారట. తోలి చాలా కాలమైంది- కానీ రోడ్డుచేయక పోవడంతో ఆ గుట్టలు దారికడ్డంగా, రాళ్లు అటుంగా వున్నాయట. ఇవి చాలదన్నట్లు, కరతుమ్మ చెట్లు వారెత్త ప్రకారం పెరిగి రోడ్డును దురాక్రమించేశాయట. బండ్లు రావటానికే కాకుండా, మనుషులు నడవడానికికూడా కష్టంగా వుందని ఒకనాటి కాంగ్రెసు అభిమాని ముప్పాళ్ళ నరసరాజు గోడు పెడుతున్నాడు. ఈ రోడ్డు అవ్యవస్థంవల్ల బస్సుకూడా రావడం లేదట. దయచూడగారాదా, సమితిరాజా?

ఇస్కపల్లి దౌర్జన్యం

కోవూరు తాలూకా ఇస్కపల్లె, సహకార వ్యవసాయ పరపతిసంఘం అధ్యక్షుడు ఆర్. వెంకటనరసయ్యను ఇటీవల గ్రామస్థులు కొందరు చితకకొట్టారట; పొలంలో ఒంటరిగా వున్నప్పుడు జరిగింది దౌర్జన్యం. వెంకటనరసయ్య ఎమ్మెల్యే శ్రీ జి. సుందరరామయ్య వర్గీయుడు.

కో.ఆ. సెంట్రల్ బ్యాంకు ఎన్నికలలో తమ వర్గానికి ఓటు వేయలేదనే కక్షతో ఈ దౌర్జన్యానికి పాల్పడ్డారట. పోలీసు కూడా దీనిపై ఏచర్యా తీసుకొన్నట్లులేదు. పోలీసుకు - ఇటువంటి దౌర్జన్యాలలో పక్షపాతం కూడదండీ!



25 తేది గూడూరు మునిసిపాలిటీ పౌర సన్మానంలో కౌన్సిలర్ నారాయణమ్మ పులపాలకోభ మంత్రిణి సరోజిని పుల్లారెడ్డికి గంధం పూస్తోంది.

చాకలకొండ హోటల్

వింజమూరు తాలూకా చాకలకొండలో ఒక పబ్లిక్ హోటల్ వుంది. దానికి ప్రారంభోత్సవమంటూ, ఒక సారి జిల్లాఅధికారులందరూ గ్రామానికివచ్చి, వదరు హోటల్ వునరుసు కత్తిరించి వెళ్ళారట. అంతే వారటు వెళ్ళగానే ఇదిటు మూలపడింది.

పెట్టిన హోటల్లు పనిచేయించలేని అది

—కొరవ 8 వ పేజీలో

సృష్టిలో అత్యద్భుతమైంది మనిషి మెదడు!

నెల్లూరులో సినిమాహాళ్ళు, ఇంగ్లీషు కాన్వెంట్లేకాదు; ఇప్పుడిప్పుడు నర్సింగ్ హోములసంఖ్యకూడా ఎక్కువవుతూంది. లక్షలకులక్షలు వెచ్చించి, అధునాతనంగా నర్సింగ్ హోములు నిర్మిస్తున్నారు. ఇటీవల ప్రశాంతినర్సింగ్ హోం, ఇప్పుడు కవితా నర్సింగ్ హోం. రేపు ఆర్మీలో మంచి అనుభవం ఆర్జించిన జనరల్ సర్జన్ డాక్టర్ మేజర్ ఎ. ఎస్. రెడ్డి స్థాపిస్తున్న 'శక్తి క్లినిక్'- ఇది ఆరోగ్యకరమైన పెరుగుదలే. ఐతే నర్సింగ్ హోములంటే, ఉత్త భవనాలుమాత్రమే కాదు, వాటిలో అధునిక వైద్యవసతులుండాలి. అప్పుడే అవి మంచి నర్సింగ్ హోములవుతాయి.

మానసిక వైద్యనిపుణుడు (సైకియాట్రిస్ట్) డాక్టర్ సి. ఆర్. రెడ్డి, ఆయన సతీమణి డాక్టర్ ఇందిర బెల్లిగాపాఫీసు యెదుట నిర్మించిన కవితా నర్సింగ్ హోంకు అందమైన భవనమేకాదు, అధునాతన వైద్యసౌకర్యాలుకూడా వున్నాయి. మెదడులోని అలలను రికార్డ్‌చేసి, మానసిక రోగనిర్ణయంలో ఉపకరించే ఇ. ఇ. జీ. వగైరా అధునిక పరికరాలుకూడా యీ నర్సింగ్ హోంలో ఏర్పాటుచేశారు.

ప్రపంచప్రఖ్యాత న్యూరోసర్జన్ డాక్టర్ బి. రామమూర్తిగారు ఈ నర్సింగ్ హోంకు మొన్న 2 తేది ప్రారంభోత్సవం చేశారు. ఆ సభకు శ్రీ ఆర్.ఎల్. రెడ్డి అధ్యక్షించారు.

ప్రారంభోత్సవానంతరం వి. ఆర్. కాలేజి ఆవరణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లయన్స్ రోటరీ క్లబ్బుల సమష్టి ఆధ్వర్యాన జరిగిన సభలో డాక్టర్ రామమూర్తిగారు మెదడు (Brain) గురించి డాక్టర్లకేకాక, మనలోటిసామాన్యులకు సైతం అర్థమయ్యేట్లు ఉపన్యసించారు

నెలూరు సభలో న్యూరోసర్జన్ రామమూర్తి

ఆయనంటారూ- శరీరంలోనిఅవయవాలన్నిట్లోనూ చాలా విచిత్రమైనదీ, మహోత్కృష్టమైనదీ మెదడు; మనం దాన్ని ఉపయోగించినా, ఉపయోగించకపోయినా, అదొక అద్భుతసృష్టి. మనిషి మెదడు 1500 గ్రాములు బరువుంటుందట. ఆడవాళ్ల మెదడు 1300 గ్రాములేనట. మెదడులో ఎడమభాగం గణితశాస్త్రం, తత్వశాస్త్రం వగైరా విషయాలకు నెలవైతే, కుడిభాగంలో ఊహాశక్తి, కళలు వగైరాలకు ప్రాధాన్యముంటుందట.

శరీరంలోని ప్రతి భాగాన్ని, ప్రతి కదలికనూ కంట్రోల్ చేసేది మెదడే! మెదడులో పదివేల మిలియన్ల కణాలున్నాయట. మెదడు పనిచేసేవిధానం చాలా విచిత్రంగా వుంటుందని రామమూర్తి గారన్నారు. మెదడులో లెక్కలేనన్ని

-కొరవ 8 వ పేజీలో

Coaching by under panel of I. A. S. undergone coaching in RAO'S INSTITUTE, NEW DELHI from 15-5-1982 for :

PROBATIONARY OFFICERS

APPSC

Group I Services

AND

Expert by coaching for 60 days by University Lecturers in

M. A. POLITICAL SCIENCE (Previous & Final)

M. A. SOCIALOGY („ „)

CLASSES FROM 20-5-1982. Reserve to-day

Contact :

P. KRISHNA MURTHY,
M. COM., I. C. W. A. I. [INTER]
Director of Studies,
Dr. Sarvepalli Radhakrishnan College of Commerce,
Karnala Street — NELLORE-524 001.
Phone. 5199.

ఆల్విన్
రెఫ్రిజిరేటర్



నెల్లూరు కప్పనీది
బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి, నెల్లూరు
ఫోన్: 4212

హై-ఫై స్టీరియో ట్యూనర్ ఆంప్లిఫయర్ మరియు
242 హై-ఫై ఎలక్ట్రానిక్ ప్లేయర్ కొన్నవారికి
ఒక టేబుల్ లేక సీలింగ్ ఫ్యాను
ఉచితముగా యివ్వబడును



హై-ఫై స్టీరియో ట్యూనర్ ఆంప్లిఫయర్
15 A H 798

PHILIPS

అథరైజ్డ్ డీలర్ ESTD 1939

సాయినాథన్ అండ్ కంపెని

(SALES & SERVICE)

నెల్లూరు Phone : 5078



హై-ఫై ఎలక్ట్రానిక్ టర్న్ టేబుల్
15 G A 242

మంత్రి గోవర్ధనరెడ్డికి ఇందిరాగాంధి మందలింపు!

(మొదటిపేజీ కొరవ)

ప్రమేయం లేకుండానే వేశారు. ఢిల్లీ నాయకులతో హోటల్‌లో మాట్లాడేటప్పుడు, లేదా ఇతర సంప్రతింపులసమయంలో దాము ప్రక్కన ఉన్నప్పటికీ పట్టించుకోకుండా వెంకట్రామ్ అంతా తన సొంత వ్యవహారంగా నడిపించారు. అంతా ఢిల్లీ నాయకులనే నెపం దానును నవ్వనెప్పడానికి ప్రయత్నించారు. అయితే దాము వాస్తవమేమిటో గ్రహించగలిగారు. అరవ అభ్యర్థిఎంపిక జరిగివతీరుపట్ల దానుకు ముఖ్యమంత్రిపై తీవ్రఅసంతృప్తి కల్గినట్లు ఆయన సన్నిహితులు అంటుంటారు.

ఈవ్యవహారాలు ఇలావుండగా, దాము వెంకట్రామ్ ఒకేపడవలో ప్రయాణిస్తున్నారు. పార్టీ పునర్వ్యవస్థీకరణ కోసం దాము, మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ కోసం వెంకట్రామ్ వేసిన ప్రయత్నాలు ముందుకు సాగడంలేదు. ఏప్రిల్ నెలాఖరుకు పార్టీ పునర్వ్యవస్థీకరణ పూర్తి చేస్తామని, జిల్లా కమిటీలను వేస్తామని దాము ప్రకటించారు. అదేవిధంగా మంత్రివర్గంలో మార్పుచేర్పులను ఏప్రిల్ నెలాఖరులోగా పూర్తిచేస్తామని వెంకట్రామ్ చెప్పారు. ఈ రెండిటిలో ఏఒక్కటి నెరవేరలేదు సరికదా, పరిస్థితి అయోమయంలో పడింది. లోగడ జిల్లాకమిటీల నియామకం కోసం ఢిల్లీయాత్రలుచేస్తూనే ప్రకాశరావు పి. సి. సి. అధ్యక్షపదవిని వదలిపెట్టారు.

• • •

మంత్రిగోవర్ధనరెడ్డి ఇటీవల ఢిల్లీవెళ్ళి ప్రధాని ఇందిరాగాంధి ఇంటర్వ్యూ తీసుకున్నాడు.ఆమెను కలుసుకుని తనను పరిచయం చేసుకున్నాడు. అంతటితో గోవర్ధనరెడ్డినదలలేదు.మరుపటికోజుమళ్ళీప్రధాని నివాసానికివెళ్లి ధర్మదర్శనంలో విలపించాడట. ఆమె ఒక్కొక్కరినే పలకరిస్తూ పోతూండగా గోవర్ధనరెడ్డి తారసపడ్డాడట. ప్రక్కనేవున్న ఒక నాయకుడు గోవర్ధనరెడ్డిని ఆమెకు పరిచయంచేశాడట.

వెంటనే శ్రీమతి ఇందిరాగాంధికి తీవ్రమైన ఆగ్రహం వచ్చిందట. మీరు ఇంకా ఢిల్లీలోనే వుండి ఏమిచేస్తున్నారని ఆమె ప్రశ్నించారట. కాపవప్యత్వం ఇస్తే మంత్రిపదవి- మంత్రిపదవిఇస్తే మళ్ళీ వెంటనే ముఖ్యమంత్రిపదవి కావాలని అడుగుతారని అమె కోపంగా అంటూ అక్కడినుంచి వెళ్ళిపోయారట. దీనితో గోవర్ధనరెడ్డి ఒక్కచచ్చిపోయి నిలబడిపోయాడట. ఇంతకూ ఇందులో విశేషం ఏమిటంటే ఈ సంఘటన జరిగిన సమయంలో అక్కడేవున్న కొందరు ఆంధ్ర నాయకులు ఈ ముచ్చట్లు ఎంచక్కావిని, హైదరాబాదులో కపబడివారందరికీ మురిపెంగా వివరించి మరీ చెబుతున్నారు.

ఢిల్లీలో మన మంత్రుల ముచ్చట్లు ఇంతటితో ముగియలేదు. మంత్రి శ్రీ కె. కేశవరావు, మాజీమంత్రి శ్రీ ఎం. ఎం. హాషిం ఒకగదిలో పడుకొనిఉండగా, అర్ధరాత్రివేళ ఢిల్లీలోని మనరాష్ట్రకమిషనర్ శ్రీ ఎ. కె. సేత్ వెళ్ళి తలుపు తట్టాడట. కేశవరావు దేవి తలుపు తీయగా. ప్రధాని రాజకీయవ్యవహారాల కార్యదర్శి పొతేదార్ మంచి కబురువచ్చిందని సేత్ చెప్పారట. ఏమిటాకబురు అని వాకబుచేస్తే, శెల్లవారేపరికి అందరినీ గెస్టుహౌస్ ఖాళీచేసి హైదరాబాదు వెళ్ళిపోవలసిందన్నది ఆ ఫర్మానా సారాంశం అని తేలింది. ఇంకేముంది? మరురోజుకు ఆంధ్రప్రదేశ్ అతిథిగృహం ఖాళీ!

దిక్కా మొక్కా

(5 వ పేజీ కొరవ)

వరం- ఇవన్నీ 1978 లోనే పూర్తయితే ఈనాటికి- అంటేవాలుగేళ్ళదాటినతర్వాత కూడా- అదిపదశలోవుందో పోలోలో చూడండి. మొండిగోడలు మిగిలాయి. రెండు గోడౌన్లు. మూడో వాలుగో ప్లాట్‌ఫారంలు కట్టించాలని పథకమట. వాలుగేళ్ళుగా గోడౌన్లు కడ్తూనేవున్నారు. ఎప్పుడడిగినా ఇదుగో అదుగో అంటారు. ఇప్పుడు జూన్ జూలై నెలలకంతా పూర్తవుతాయని అధికారులంటున్నారు. కావని మనం అవడం ఎందుగ్గానీ. జూలై తర్వాతమాద్దాం ఎంతవరకు వస్తాయో!

నెల్లూరు మార్కెట్‌యార్డుకు కేంద్ర ప్రభుత్వం 5 లక్షలు గ్రాంటుకూడా యిచ్చిందట. అదిగాక దాదాపు మూడు లక్షలు వెచ్చించి స్థలంకొన్నారు. ఇప్పుడా స్థలం చిక్కుల్లోపడిపోయింది. ఎకరం రు 12500 ల చొప్పున కొన్నారట. ఐతే అధర న్యాయంగాలేదని అభూమి సొంతదారులు కోర్టుకు వెళ్ళారట. సబ్‌కోర్టులో వ్యవహారం రైతుల పక్షమై.ఎకరానికి 20 వేల రూపాయలు చెల్లించవలసిందిగా ఉత్తర్వులిచ్చారట. ఇక దానిమీద ప్రభుత్వం హైకోర్టుకు వెళ్ళాలనివుందట.

నెల్లూరు మార్కెట్‌యార్డు పరిస్థితి అట్లావుంటే, జిల్లాలో మిగిలిన ఎనిమిది మార్కెట్‌యార్డులు అంతకంటే అధ్వాన్నం చతుర్థాధ్యంగావున్నాయి. ఒక్కకావలిలో, అనంతగరంలో మాత్రం గోడౌన్ల నిర్మాణం జరుగుతూంది; కాని యింకాపూర్తికాలేదు. మరింక ఎక్కడా మార్కెట్ యార్డులన్నవే కంటికి కనపడడంలేదు. ఆత్మకూరులో పదెకరాలస్థలం సేకరించిపెట్టుకొన్నారటకాని, నిర్మాణం ప్రారంభించడానికింకా సుముహూర్తం కుదిరినట్లులేదు. కోవూరులో స్థలం సేకరించారు; ఐతే అది కోర్టు స్టేలో యిరుక్కొనివుందట. గూడూరులో అయితే స్థలమేలేదు. రాపూరు, సూళ్ళూరుపేట, వెంకటగిరి వగైరా ప్రాంతాలలోకూడా దిలోనే! ఇట్లా అన్ని మార్కెట్‌యార్డులూ దిక్కూమొక్కూలేని పరిస్థితిలోవున్నాయి.

ఇదీ జిల్లాలో వ్యవసాయ మార్కెట్ యార్డులనండేవాటి కథాకమామీషు అరంభశూరత్వం అంటారే. అందుకు ఈ పథకం ఒక మచ్చుతునక. నోరూరించే పథకాలు వేయడం, అవి అప్పుడే అమలుకు వచ్చేసినట్లు ఆడంబరంగా పల్కడం, తీరామూడబోతే అవి దిక్కూమొక్కులేని స్థితిలో పడివుండడం-ఇది మన మ.మ.వ. ప్రభుత్వానికి అలవాటులో పొరబాటై పోయింది. ఇక ఈ అరవేతిలో వైకుంఠానికి రైతులు ఎంతకాలం మురిసిపోయి ఎదురుచూడాలో ఏలినవారికే తెలియాలి!

మెజెస్టిక్ ఫీడ్స్ ప్రై లిమిటెడ్

చెముడుగుంట

ప్రారంభోత్సవ ఆహ్వానము

తేది 10-5-82 సా॥ 5 గంటలకు

ప్రారంభకులు

శ్రీ హెచ్. కె. బాబు I. A. S.

(జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రిట్-నెల్లూరు)

ప్రెసైడ్ ఎట్

శ్రీ ఎ. హనుమంతరెడ్డి I. P. S.

(సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు-నెల్లూరు)

ముఖ్య అతిథి

శ్రీ టి. ఆర్. శివరామకృష్ణక

చీఫ్ మేనేజరు - సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - విజయవాడ

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి M. L. A

అధ్యక్షత వహించుదురు

శ్రీ నెల్లూరు శ్రీరామమూర్తి M. L. C.

కోళ్ళ మేతను మార్కెట్‌లోకి విడుదల చేయుదురు.

కోళ్ళ పెంపకందారులకు, మిత్రులు శ్రేయోభిలాషులందరికి

మా ప్రత్యేకాహ్వానము

డా॥ వి. బాపారెడ్డి B. V. Sc., P. G., A. C. P. H. (Australia)

ఛేర్మన్

డా॥ వై. జితేంద్రరెడ్డి M. Sc., (Vety)

మేనేజింగ్ డైరెక్టర్

జి. సత్యనారాయణ M. Sc.,

డా॥ వి. ధనంజయరెడ్డి M. V. Sc.,

డైరెక్టర్లు

శివారెడ్డి పద్యాలు

ఆచార్య రంగా

మంత్రిపదవి యిస్తె మర్యాద రెచ్చెడ్డు.
యింద్ర దొరతనానికిది ప్రతిష్ట.
కాంగెదేమిలేదు వుత్తుత్త మాటల్తో
ఇందిరమ్మ! పగముగాందిరంగ!

సకలరాజకీయశాత్ర నిష్ణాతుండు.
అంధ్రనాయకుల్లో అగ్రగామి.
అచ్చిరాలైము ఆచార్య రంగన్న
సైకిలోల, ముష్టి పదవిదేంది?

విద్యానగర్ ఉత్సవం

మానేజర్లు మ్యాలి మాస్టర్లు లెక్చర్లు
వికమైయ్యి అబ్బ! ఏమిజెప్పి
వుత్సవాలు. సభలు వక్రుతలూగింది
విద్యనగరు దాల్చె వింతశోభ!

కంచికెళ్లొల్లి, కాశ్మీరోల్లి
విడకొండలీవు ఎక్కిల్లి
వక్కపారిపొయ్యి వాకాడుక్షేత్రాన్ని
ఓర్లజూస్తె, లేదు మళ్ళి జన్మ!

మే డే

ఎక్కడెక్కడోళ్ళు యీ మండుటెండల్లో
బయలుదేరినారు బాకీబట్టి.
ప్రాకులాడుతుంది పైపైన ఎరజొండ
పరుష్కారకు కాదు పార్టికారకు!

ఎర్రమోజు ప్రజలకోడొచ్చియ్యింది
వుంది కరుసుకోని పూగులాడ్డు
మూరుబట్టి, కంఠశోష, లాభంలేదు
సెప్పి సెప్పి నోరునొప్పి అంతె!

ఎర్ర మే డె అట్లా ఎక్కిదూకేకాను
యొగిరి పగముదార్లా, ఎందుకంటె
తగులుకుంటె పోదుతంట చీనీ, రష్య
మూగతీట కాని ముక్కడిల్ల!

మనలోమాట రష్య మాకుసేసినకీడు,
చీనిసేవట్టి చెర్డచేదు,
కమ్యూనిస్టుపార్టి కల్లాట్లు ఆగవాట్లు
కంట్రూడలేక కాత్రగోశ!

సి. ఆర్. రెడ్డి ఆస్పత్రి

ఆసుపత్రిగాదు అది యింద్రభవనమ్ము
ఎన్ని లక్షలైంది ఏమొగాని
కంటినిండ జూచి కాసేపు కూర్చోని
బంక్లా పోడత్రాగి బయలుదేర!

——

గోరంతదీపం

(3 వ పేజీ కొరవ)

బాంపియన్‌షిప్ కూడా తెచ్చుకోగల్గాడు. పాండిచేరిలో సెమిఫయినల్స్‌లో రమువీరిని ఓడించి, ఫయినల్‌దాకా వచ్చాడు.

చివరి ఆటలో గొప్పనైపుణ్యం, పట్టుదల చూపుతాడు. పరైవ సమయంలో పరైనార్డయం చేయడం వివేక్‌లోని విశిష్టత. సర్వీస్ బ్రేంగాచేస్తాడు. ఎదుటివాడు ఎంతటి ప్రసిద్ధుడైనా, ఆత్మవిశ్వాసంతో, తొణకకుండా ఆరగల ధైర్యం వివేక్‌కు ఒక కవచమనే అనవచ్చు. కోర్టులో ఎవ్వరూ అప్రమత్తంగావుంటూ ఎటునుంటి బాల్‌నైనా చాకచక్యంతో ఎదుర్కోడానికి సిద్ధంగావుంటారు.

నైపుణ్యం వుంది: చాకచక్యం వుంది: పట్టుదలవుంది; కృషివుంది: ఆత్మవిశ్వాసం వుంది. ఇక వివేక్‌కు దిన్నేదో గొప్ప భవిష్యత్తు వుండక ఎమువుతుంది!

——

ఫాక్‌లాండ్స్

(3 వ పేజీ కొరవ)

ఇటువంటి వంతాలు అన్ని మతాల లోనూ ఆదరణీయాలు, అనుసరణీయాలు కావలెను. ప్రగతికిమార్గం అదే.

ఆ తర్వాత అన్ని మతాలు కలిసి, ఇదివరకే ప్రస్తావించినట్లు మానవధర్మ సాగరంలో కలియవలెను.

o o o

దేశదేశాలలో అన్నిమతాలు మనవే అనే ఉద్యమాలు ఉద్భవించి వర్ధిల్లగల్గితే, మానవధర్మ నిర్మాణం సులభమవుతుంది.

ఆస్తికులు నాస్తికులు ఇప్పటికేసహజీవనం చేస్తున్నారు. ఇక అనేక మతాల వారు కలిసి ప్రపంచావ ఒక మానవధర్మాన్ని వికసింపజేయలేకపోతే ఈ మతాల విలువవిమిటి? ఇవన్నీ అలోచనీయాంశాలు గదా!

మార్పు ఈ యుగలక్షణం- కాని, విషవాదం, మతోన్మాదం మళ్ళీ తలఎత్తుతున్నవి వాటిని అదుపులోకి తేవడం మానవులందరి కినీనధర్మం.

——

సంచారం

నిజకర్ర5

మే 11 తేది మొదలు 28 తేదివరకు నిజకర్రలు, గృహారంభపనులుచేయరాదు.

ముహూర్తములు

మేనెల 9, 14 తేదులు ముహూర్త దినములు.

మేనెల తిథులు

8 కనిపంచమి పార్యమి పూర్తి.
9 ఆది పార్యమి ఉ. 6-30 గం. వ.
10 హోమ విదియ ఉ. 8-21 గం. వ.
11 మంగళ తదియ ఉ. 10-28 గం.
12 బుధ చవితి మ. 12-26 గం. వ.
13 గురు పంచమి మ. 2-13 గం. వ.
14 శుక్ర షష్ఠి సా. 4-00 గం. వ.
షరా : 11 తేదీ మొదలు 25 తేది వరకు కృత్తికాకార్తె.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

——

వధువు కావలెను

నెలకు సుమారు రూ. 600/- జీతంతో ప్రభుత్వోద్యోగం చేస్తున్న 26 సం॥ల 'ఆది వెలమ' కుల యువకునికి 20 సం॥ల పైబడిన చక్కని సంప్రదాయం కలిగిన వధువు కావలయును. ఉద్యోగినులకు ప్రాధాన్యత యివ్వబడును.

-వివరములకు-
BOX No : 319
C/o ZAMIN RYOT
NELLORE.

ఇల్లు అమ్మబడును

నెల్లూరు బాలాజీనగర్ వసీదు దగ్గర్లో డోర్ నెంబర్ 19/5లో 12 అంకెకాల స్థలం అందులోని 5 అంకెకాల సిమెంటు రేకుల ఇల్లు అమ్మబడును.

వివరాలకు :
ఎన్. వి. శేషయ్య
19/74, బాలాజీ నగర్
నెల్లూరు.

వివాహ సంబంధం

కావలిపట్టి వద్ద 25 ఎకరముల మాగాణి, కుమారి (4 వ) పేరుగా గూడూరులో మిద్దె, 4 ఎకరముల నిమ్మతోట కల యువకునకు 28 సం॥ల లోపు వయసుగల వధువు కావలెను. స్నేహపూర్వకంగల వాళ్లు సంప్రదించవలయును.

K. KAMALAKAR REDDY
B. COM.
W 2/192 Narasingaraopet,
West Gudur, Nellore (Dt.)



ఆరమ్ ఫోర్సెస్‌లో జనరల్ సర్జన్-
ఆర్థోపిడిక్ సర్జన్‌గా పనిచేసివచ్చి, నెల్లూరు కావుపీధిలో
తే 9-5-82 ది ఆదివారం ఉదయం 10 గంటలకు

"శక్తి క్లినిక్"

(ఫోన్ : 5672)

ప్రారంభిస్తున్న

డాక్టర్ మేజర్ ఎ. ఎస్. రెడ్డి
M. S., M. Ao., M. S.

గారికి మా శుభాభినందనలు

-రాఘవవిహార్
ట్యాంకురోడ్డు, నెల్లూరు.

నెల్లూరు ఎక్స్‌రే హోమ్
బృందావనం, నెల్లూరు.

సిటీ మెడికల్స్
ట్యాంకురోడ్డు, నెల్లూరు.

ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నర్
డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారిచే
కన్సల్టేషన్ చేంబర్

కోప్రా అభివృద్ధి మండలి అధ్యక్షులు
శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డిగారిచే
ఆపరేషన్ థియేటర్

మాజీ రాష్ట్రమంత్రి
శ్రీ ఆనం వెంకటరెడ్డి గారిచే
రీససిటేషన్ యూనిట్

ప్రారంభింపబడతాయి. మీరు వచ్చి
అశీర్వదించవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

డా॥ మేజర్ ఎ. ఎస్. రెడ్డి
కన్సల్టెంట్, సైంట్ జోసఫ్స్ హాస్పిటల్.

డాక్టర్ ఎం. వి. కృష్ణారెడ్డి మాజీ ఎం.ఎల్.ఏ.
శ్రీ ఎం. ధన్వంతరిరెడ్డి
వ్యవసాయశాఖ మాజీ సీనియర్ జాయింట్ డైరెక్టర్
అభివందనములతో

సెన్సార్ బోనులో బొబ్బిలిపులి

ఇటీవల సెన్సారు అధికారులు అవలంబిస్తున్న వైఖరిదృష్ట్యా ఏచిత్రం ఎప్పుడు రిలీజ్ అవుతుందో చెప్పలేకుండావున్నాం. సెన్సారు సర్టిఫికేట్ నిర్మాత చేతికి వచ్చే వరకూ టెన్షనే!

పద్దే రమేష్ నిర్మించి, దాసరి నారాయణరావు దర్శకత్వంవహించిన 'బొబ్బిలి పులి' చిత్రం పూర్తయి చాలాకాలమైంది. సెన్సారు సర్టిఫికేట్‌రాక, అనుకున్న ప్రకారం విడుదలకాలేదు. ఆ చిత్రాన్ని మద్రాసులోని సెన్సారువారు చూసి రివైజింగ్ కమిటీ పరిశీలనకు పంపారు. వారు కేంద్ర కమిటీకి పంపారు. ఇప్పుడు అది ఢిల్లీలో పరిశీలనలో వుంది. దాన్ని వారు చూసి, మినిస్ట్రీకి పంపుతారో ఏమో తెలీదు.

కొలను
బ్రహ్మానందరావు

ఇంతకీ ఆ చిత్రాన్ని గురించి సెన్సారు వారు ఎందుకింత పట్టుదలగా వున్నారో ఎవరూ చెప్పరు. నిర్మాతకూడా ఈ విషయమై నోరుమెదపటంలేదు. పత్రికల్లో అనవసరంగా వాగ్వాదాలు చెలరేగితే అసలుకే మోసంవస్తుందేమోనని వారి భయంకావచ్చు.

ఆ చిత్రంలో ఎన్. టి. రామారావు నటించడం ముఖ్యకారణంగా యిక్కడి వర్గాలు భావిస్తున్నాయి. ఈనాటి రాజకీయ పరిస్థితుల్లో రామారావు నటించే చిత్రాలనుగురించి కేంద్రప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తుందని భావిస్తున్నారు. దీనికి తగ్గట్టుగానే "తెలుగుదేశం" పార్టీ

—కొరవ 12వ పేజీలో

పుల్లయ్యకు వెంకయ్య అవార్డు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏటా యిచ్చే నంది అవార్డుల్లో క్రిందటి సంవత్సరం నుంచీ "రఘుపతి వెంకయ్య" అవార్డు ప్రవేశపెట్టారు. ఆంధ్రదేశంలో సినిమా పరిశ్రమకు మూలకారకుడైన రఘుపతి వెంకయ్య పేరున యిచ్చే ఈ అవార్డ్ నిరవాలంగా సినిమాపరిశ్రమకు సేవచేస్తున్న ప్రముఖులకు యివ్వబడుతుంది. క్రిందటి సంవత్సరం ఈ అవార్డ్ ఎల్. వి. ప్రసాద్ కు యిచ్చారు. ఈ సంవత్సరం ప్రముఖ నిర్మాత, దర్శకుడు పి. పుల్లయ్యకు యివ్వటానికి నిర్ణయించారు.

అవార్డు నందుకున్న వ్యక్తికి మొమెంటోతో బాటు ఐదువేల నగదుబహుమతి కూడా యిస్తారు.

నెల్లూరు: అన్నీ నాటికలే- నాటకాలేమైనాయి!

నెల్లూరు నాటకోత్సవాలు 18 నుంచి 22 తేదీవరకూ టౌన్‌హాల్లో జరిగాయి. మునుపటి ఉత్సాహం, ఉత్తేజం మచ్చుకైనా కన్పించకపోయినా, ఈనాటక తిరునాళ్లను క్రమంతప్పకుండా నిర్వహిస్తున్నారు సుందరరామిరెడ్డి. ఐతే, ఈ వేడుకలో "వేడు" లోపించడం నిర్వాహకులలోపం వల్లకాదు; తెలుగుదేశంలో నాటకరంగం అనుభవిస్తున్న దుర్గతికి ఇదొక కొండ గుర్తు; అంతే!

పోతే, ఈ ఉత్సవాలకు తొలిరోజు రెవిన్యూవిద్యుత్ మంత్రి శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి జ్యోతివెలిగించి, ఐదువేలరూపాయల విరాళం ప్రకటించారు. లక్కీ బాయ్స్! సుందరరామిరెడ్డి బ్రతికున్నంతకాలం ఈ



నూతన్‌ప్రసాద్ దంపతులను సన్మానిస్తున్న ఇన్‌కంటాక్స్ అసిస్టెంట్ కమీషనరు ఎస్. వి. సుబ్బారావు: వెనుక నెల్లూరు సుందర రామిరెడ్డి.

నాటకోత్సవాలు జరగాలని ఆశీర్వదించారు జనార్దనరెడ్డి.

సభకు కలెక్టరు శ్రీ హెచ్. కె. బాబు అధ్యక్షించారు. మంత్రిపోగానే సినీ విజయశాంతి వచ్చింది; ఆమె తిరిగి రెండవసారి జ్యోతి వెలిగించింది. మంత్రి వెంటవెళ్లిన కలెక్టరు, విజయశాంతిరాకతో తిరిగి వచ్చాసీనులై, కొంత దాకావున్నారు.

22 తేదీ ముగింపుసభకు ఇన్‌కంటాక్స్ అసిస్టెంట్ కమీషనరు శ్రీ ఎస్. వి. సుబ్బారావు అధ్యక్షించి, నూటొక్క జిల్లాల అందగాడు నూతన్‌ప్రసాద్‌కు శాలువా కప్పి సత్కరించారు. మురళీమోహన్, రంగనాథ్, శరత్‌బాబు, నిర్మాత వేజెళ్ళ సత్యనారాయణ, సినీరచయిత పరుచూరి

—కొరవ 12 వ పేజీలో

సత్యజిత్‌రే కొత్త సామాజిక దృక్పథం

సద్గతి

సాధారణంగా సత్యజిత్‌రే చిత్రాలలో లేని ఒక కొత్త సామాజిక దృక్పథం 'సద్గతి' లో కనబడుతుంది. భారత దూరదర్శన్ వారికోసం సత్యజిత్‌రే నిర్మించిన ఈ చిత్రాన్ని, మొన్న 25 తేదీ టెలివిజన్‌లో దేశమంతటా ప్రసారం చేశారు. ప్రేమచంద్ రాసిన ఒక చిన్నకథ ఈ చిత్రానికి మూలం. దుఖియా అనే 'అంటరాని'వాడు తన పదేళ్ల కుమార్తె పెళ్ళి తలపెట్టి, నిశ్చయానికి కావల్సిన సరంజామా అంతా సమకూర్చుకొని, బ్రాహ్మణునికోసం ఊళ్లోకి వెళ్తాడు. ఘాసి రామ్ అనే బ్రాహ్మణుడు ఆ ఊరి పెద్దే కాదు, భూస్వామికూడా. అతను దుఖియా తెచ్చిన పచ్చిగడ్డి తన పశువులకు వేయించుకొని, ఇంటిముందున్న చింత మొద్దును పేళ్లుగా చీల్చేయ్యమని ఒక మొండి గొడ్డలి యిస్తాడు. దుఖియా అసలే అంతంతమాత్రం మనిషి. పైగా జ్వరం నుంచి యింకా పూర్తిగా కోలుకోలేదు; ఆరోజు ఉదయంనుంచి కడుపులో యేమీ పడనూలేదు. ఆ మొద్దు గొడ్డలితో

—కొరవ 11వ పేజీలో

ప్రశ్నలు- జవాబులు

లాడె సుజాత — నెల్లూరు

జయసుధకి పెళ్లయిందెప్పుడు?

• జయసుధకి పెళ్ళయి రెండు సంవత్సరాలయింది.

కె. ప్రసాద్ — నెల్లూరు

చంద్రకళ దర్శనభాగ్యం కరువైందేమి?

• చంద్రకళకు డిమాండ్ తగ్గిన తర్వాత తనే ఒక ముస్లిం యువకుని వివాహం చేసుకుంది.

షేక్ అబ్దుల్‌ఖాదర్ — ఆత్మకూరు

'ప్రియ' తమిళ చిత్రానికి రీమేక్ చిత్రమా? అదెందుకు విజయవంతం కాలేదు?

• తమిళంలో ఆ చిత్రానికి భారతీరాజా దర్శకత్వం వహించారు. అది విజయవంతం కాకపోవటానికి చిత్రంలో నేడున్న స్పీడ్ లేకపోవడమే!

పి. ఎస్. మురళీకృష్ణ — నాయుడుపేట

'సంగీత' చిత్రంలో దాసరి, కూతురు చేత తండ్రికి కొరివి పెట్టిస్తాడు; ఇది సాంప్రదాయ విరుద్ధంకాదా?

• నిజజీవితంలో మీరు చెప్పిందినిజమే. కాని ఆ సినిమా కథ మొత్తం మగవాడి బాధ్యతల్ని తీసుకున్న సంగీత పాత్రపై

—కొరవ 10 పేజీలో



YUSUFF DRESSES

యూసఫ్ డ్రెస్సెస్

19, ఆలగం వెంగళరావు బిల్డింగ్స్

ట్రంకురోడ్డు, నెల్లూరు — ఫోన్: 4896

మావద్ద అన్నిరకములైన రెడీమేడ్ దుస్తులు గౌన్లు, మాక్సీలు, పెద్దవారికి స్కర్ట్స్ బ్లౌజు జాకెట్లు, మినీఫ్రాక్స్, ట్రైబ్‌లాగ్, బాబాసూట్లు, పెద్దవారికి లాల్చీలు, లంగాలు, బనియన్లు, స్కూల్ యూనిఫారములు సరిక్రొత్త రకములు, అధునాతన డిజైనులలో వివిధ వయస్సుల వారికి అందుబాటులో లభించును.

హోల్‌సేల్ ధరలకుకూడా మా వద్ద లభించును.

కిడ్స్ లుంగీలు, మైలేడీ బ్రాసియర్స్, న్యూలుక్ బ్రాసరీలు, పక్స్ ఒ-పాయ్ బ్రాసరీలు మా ప్రత్యేకత-

దయచేసి ఒకసారి విచ్చేయ ప్రార్థన.

హోలార్డ్



కొనండి

7 సంవత్సరాలు గ్యారంటీతో

అతరైజ్డ్ డీలర్లు

రామకృష్ణా ఎలక్ట్రానిక్స్

ట్రంకురోడ్ - నెల్లూరు.

ఫోన్ : 4919

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఇందుకూరుపేట

బంగారు వేలం నోటీసు

శ్రీ గండవరపు శ్రీనివాసులురెడ్డి
S/o పీతారామిరెడ్డి, రైతు
దర్గామిట్ట, నెల్లూరు.

అయ్యా,

Loan No. Agl. 6/420

ఇందుమూలముగా మీకు తెలియ జేయడమేమనగా 29-5-1979 తేదీన పొందిన బంగారు నగలమీద బుణము రు. 4700/-ఇంతవరకు చెల్లించనందున సదరు బుణమువకు తాకట్టు పెట్టిన నగలు పైనెల అనగా 25 మే 1982 మధ్యాహ్నం 4-30 గంటలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇందుకూరుపేట బ్రాంచి ఆవరణములో బహిరంగ వేలము వేయ బడును. బుణము బాకి రు. 7250/-లు కష్టనష్టములకు మీరు బాధ్యులు గమ నింప వలెను.

బ్యాంచి మేనేజరు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
29-4-82

పోయినది

నెల్లూరు కో. ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు పంపించిన ఫిక్సెడ్ డిపాజిట్ నెం.412 తేది 17-9-78 రూ.16,000 గల రసీదు ఎక్కడో పోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు చేర్చవలసిందిగా ప్రార్థన.

ఓ. శ్రీనివాసరావు
8/807 రంగనాయకులపేట, నెల్లూరు.

నోటరి

నెల్లూరు జిల్లాకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారిచే అపిడివిట్లు, డాక్యుమెంట్లు ధృవపరచుటకు నియమించబడినవారు.

శ్రీ పి. పాపారావునాయుడు
అడ్వకేటు అండ్ నోటరి
(పాత పోలీసు లైను ఎదురుగా)
మూలాపేట - నెల్లూరు.

భారత్
హియరింగ్ ఎయిడ్స్

మ్యూజియంరోడ్ – విజయవాడ-2

మావద్ద వెవిటివారికి కావల సిన అధునాతన మిషన్లు, విడిభాగాలు లభించును. మిషన్లు రిపేరుచేయబడును.

ఇన్‌సాట్

(4 వ పేజీ కొరవ)

రిలేవేస్తాయి. గ్రామాల్లో ఏర్పాటుచెయ్యబోయే ప్రత్యేకమైన టెలివిజన్ సెట్లు ఉపగ్రహ ప్రసారాలను పరావరి గ్రహించగలుగుతాయి (ఇన్‌సాట్ పథకపు మొదటి దశలో దేశంలోని ఆరురాష్ట్రాలకు చెందిన 15600 గ్రామాల్లో టెలివిజన్ సెట్లు ఏర్పాటుచేస్తారు.) ఈ పద్ధతిలో ఒకేసమయంలో దేశమంతటా ఒకే కార్యక్రమాన్ని చూసే అవకాశం కలుగుతుంది. పైగా దేశమంతటా కన్పించేవిత్రం ఒకటే అయినా వ్యాఖ్యానాలు ఆయాప్రాంతాల ప్రజలు వారివారిభాషల్లో వినగలిగే వసతి కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. ఇదేకాక దేశంలో రేడియో ప్రసారాలు కూడా విస్తృతం అవుతాయి. ఇప్పుడు ఒకటి, రెండు ఛానల్స్ కలిగివున్న రేడియో కేంద్రాలకుకూడా ఛానల్స్ ఏర్పాటవుతాయి. ఢిల్లీ, త్రివేండ్రం, అహమదాబాదు, గౌహతి, శ్రీనగర్, దిబ్రూగర్, భోపాల్, హైదరాబాదు, ఇంఫాల్, కొహిమాలలోని రేడియోకేంద్రాలు ఇన్‌సాట్ ద్వారా కలుపబడుతాయి. ఇందువల్ల అవసరమైనపుడు ఒక కేంద్రంనుండి ప్రసారమయ్యే కార్యక్రమాన్ని దేశంలో అన్నిచోట్లా వినగలిగే అవకాశం వుంటుంది.

ఈ ఉపగ్రహం తనంతటతాను భూమి వాతావరణంలో వస్తువ్న మార్పులను (ఉదా: గాలివేగం, దిశ, మేఘాల కదలిక మొ॥) ప్రతి 30 నిముషాలకొకసారి భూమికి సంకేతాలద్వారా పంపుతుంది. ఈ సమాచారం ఢిల్లీలోని భారత వాతావరణశాఖ ముఖ్యకేంద్రంలో విశ్లేషించబడుతుంది. భారతప్రభుత్వ వాతావరణ శాఖవారు 110 చోట్ల నిర్వహిస్తున్న వాతావరణ కేంద్రాల నుండి (ఈ కేంద్రాల్లో మనుషులుండరు. యంత్రాలే వాతావరణ సమాచారాన్ని సేకరించి, ఉపగ్రహానికి సంకేతాల రూపంలో పంపుతుంటాయి. వీటిలో దేశంలో మారుమూలల్లోనూ, రాకపోకలు సాధ్యంకాని చోట్లలోనూ 100వున్నాయి. మిగిలిన 10 కేంద్రాలు సముద్రమధ్యంలో వున్నాయి) వచ్చే సమాచారాన్ని గ్రహించి క్రోడీకరించి, ఢిల్లీలోని వాతావరణ కేంద్రానికి చేరుస్తుంది. ఈ రెండు వదుపాయాల వల్ల వాతావరణంలో రాగల మార్పులను ముందుగా, రూఢిగా తెలుసుకోవచ్చు. తుఫానులు, వాయుగుండాలు, వరదలు మొదలయిన వాటిగురించి ముందుగా తెలుసుకొని హెచ్చరికలు చేసేందుకు, తగుజాగ్రత్తలు తీసుకునేందుకు వీలవుతుంది.

ఈ ఇన్‌సాట్-1ఎ ఉపగ్రహం పనిచేస్తుండగానే, ఇన్‌సాట్-1బి అనే ఉపగ్రహాన్ని రూపొందించి 1983లో కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏకారణంచేతనైనా ఇన్‌సాట్-1ఎ పనిచేయకపోతే, ఒకపోరి ఏర్పడ్డ వదుపాయాలకు అంతరాయం కలగకుండా ఇన్‌సాట్-1బి పనిచేయడం ప్రారంభిస్తుంది. అమెరికాలో తయారైన ఈ ఉపగ్రహాల జీవితకాలం ముగియక ముందే మనదేశంలో తయారయిన ఉపగ్రహం ద్వారా ఈ సౌకర్యాలను కొనసాగించడానికి అవసరమైన వన్నాహాలు ప్రారంభమయ్యాయి. 1986 వరకుగానీ 1987 మొదట్లోగానీ మనదేశంలో తయారయిన ఫోటో ఇన్‌సాట్ కక్ష్యలోకి ప్రవేశపెట్టబడుతుంది.

ఏప్రిల్ 10తేదీన ఇన్‌సాట్ కక్ష్యలో ప్రవేశించడంతో మనదేశం స్వంతంగా ఉపగ్రహాలను కలిగివున్న ఐదు దేశాల్లో ఒకటైంది. ప్రస్తుత పథకం ప్రకారం పైచెప్పినవనరుపాయాలు ఏర్పడకాయి. అయితే ఉపగ్రహాలను తక్కిన దేశాలవారు వుపయోగించుకొంటున్నతీరు, ఆ విజ్ఞానంలో వస్తున్న ప్రగతి గమనిస్తే ఇంకా మహత్తరమైన ప్రయోజనాలు అందుబాటులోకి వస్తాయని ఆశించవచ్చు. ఉదాహరణకు విద్యారంగంలో టెలివిజన్, రేడియోలను వినూత్న పద్ధతుల్లో వుపయోగించడం (విద్యార్థులు కేవలం కార్యక్రమాలను చూడడం, వినడమేకాక అవసరమైతే తిరిగి ప్రశ్నించి అప్పటికప్పుడు సమాధానాలు పొందడం) సమాచారాన్ని మార్పిడి చేసుకోవడం (దీన్నే పాసివిల్ సర్వీస్ అంటారు. దీనిద్వారా వ్రాతలోవున్నసమాచారాన్ని, అవిఉత్తరాలైనా, టెలిగ్రాములైనా లేక వైజ్ఞానిక సమాచారమైనా అవసరం. సంకేతాలుగా మార్చి ఉపగ్రహంద్వారా మరోచోటికి పంపవచ్చు. ఇలా పనిచేయడంలో ఉపగ్రహానికి ఊహకతీతమైన శక్తివుంటుంది. ఒకగంటలో దాదాపు 10 లక్షల పేజీల సమాచారాన్ని గ్రహించి, తిరిగి పంపగలదు. ఈ విధానం వాడుకలోకివస్తే పోస్టల్ సహకార్యాలలో వచ్చేమార్పు ఊహకందదు. ఇంకా వివిధప్రాంతాల్లోని కాగ్రఫీలు, నిపుణులు తామున్నచోటినుండి కదలకుండా చర్చలు జరుపుకోవచ్చు. అవసరమైతే వైద్యనిపుణులు తమకు ఎంతో దూరంలోవున్న రోగిని పరీక్షించి రోగనిదానం చెయ్యవచ్చు. ఇలాంటి వదుపాయాలన్నీ ప్రస్తుత శతాబ్దం పూర్తికాకముందే మన అనుభవంలోకి వస్తాయని ఆశిద్దాం.

——

టెన్నిస్

(4 వ పేజీ కొరవ)

రం జంట, మధుసూదనానాయర్, విజయ్ వెంకటేష్ జంటపై 6-1, 6-7, 6-3 స్కోరుతో విజయం సాధించింది.

పవ్ జూనియర్స్‌లో మద్రాసు క్రీడాకారుడు జవిఆజాని సింగిల్స్, డబుల్స్ టైటిల్స్ రెండూ కొట్టేశాడు. పిట్టకొంచెం, కూత ఘనం అంటారే. అట్టానుట్టింది పిల్లవాడి నైపుణ్యం. అతనుకు, ఆవేశం, ఆ ప్రతిభ చూపరులకు ముచ్చటేసింది. జవిఆ, మీనాక్షి సుందరం మధ్య జరిగిన పోటీలో జవిఆ 6-1, 6-2 స్కోరుతో గెల్చాడు; వీరిద్దరూ ఒక జంటగా, హైదరాబాదు క్రీడాకారులు అస్లాం హుస్సేన్, సయ్యద్ ఆలీ ఇంకొక జంటగా జరిగిన డబుల్స్‌లో మొదటి జంట 6-1, 6-0 స్కోరుతో విజయం సాధించింది.

ఇక గ్రీల పోటీలైతే, చెప్పనలవి కానంత బ్రహ్మాండంగా జరిగాయి. అవి జరిగినంతసేపు ప్రేక్షకుల ఆనందం పట్టరాలేదంటే నమ్మండి. గ్రీల సెమీ ఫైనల్స్‌లో విద్యాప్రియ, జెనోవియా ఇరానిని 7-6, 6-3 స్కోరుతో ఓడించింది; వత్రిత అప్పారావు, గౌరీకృష్ణపై 6-2, 6-2 స్కోరుతో గెలుపొందింది.

ఫైనల్స్ జరిగినంతసేపూ ప్రేక్షకులకు ఊపిరి విగపట్టక తప్పలేదు. జాతీయ జూనియర్స్ ఛాంపియన్‌గా, ఏషియన్ జూనియర్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలోక్వార్టర్ ఫైనల్ వరిన క్రీడాకారిణిగా ప్రఖ్యాతవొందిన వత్రికా అప్పారావును, పదిహేనేళ్ళ విద్యాప్రియ ముప్పతిప్పలు పెట్టి, మూడుతెరువుల నీళ్ళు త్రాగించింది అంతరకు విజయం చివరకే దక్కింది-4-6, 6-1, 7-4 స్కోరుతో గ్రీల సింగిల్స్ టైటిల్స్ పొందించింది. విద్యాప్రియ కోయంబత్తూరు అమ్మాయి.

ఈ ఆటలన్నీ ఒక ఎత్తు, ఛాంపియన్‌షిప్‌కోసం, పురుషులసింగిల్స్ ఫైనల్స్‌లో ఇలంగోవన్, శంకర కృష్ణ మధ్య జరిగిన పోటీ ఒక్క టే ఒక ఎత్తు. పోటా పోటీగా జరిగిన తుపోటీలో ఇలంగోవన్ 6-3, 7-5 స్కోరుతో ఛాంపియన్‌షిప్ సాధించాడు; మూడువేల రూపాయల బహుమతి స్వీకరించాడు.

ఇవే కాకుండా, వెటరన్ సింగిల్స్, పోటీలుకూడా జరిగాయి. సింగిల్స్‌లో జయావందరావు, (నరసాపూర్), డబుల్స్‌లో రాజవరపింహారావు, వెంకట రావు (హైదరాబాదు) జంట విజయం సాధించారు.

మొత్తానికి జాతీయ స్థాయిలో యింత గొప్పగా టెన్నిస్ పోటీలను నిర్వహించిన మెట్రిస్స్‌కట్‌ను అభినందించాలి. ఈ టెన్నిస్ పోటీలనేకాదు; మొత్తమ్మీద మెట్రిస్స్‌కట్ల ఖ్యాతి రూపు రేఖా ఎట్లా సాలే మారిపోయాయి యిటీవలి కాలంలో. ఒకప్పుడు నిత్యం చతుర్ముఖ పారాయణంతో పొద్దుగడుపుతుండిన ఈ క్లబ్బు యిప్పుడు ఆటపాటలకు రీడింగ్‌రూము వగైరా వసతులకుకూడా నెలవు కావడం సంతోషించదగిన విషయం. టౌన్‌లో ఒక మంచి క్లబ్బుగా మెట్రిస్స్ రూపొందుతుంది; మంచివాతావరణంకూడా పృష్టించగల్గుతుంది. సంతోషం.

——

సినిమా

(11 వ పేజీ కొరవ)

వారు ఈ చిత్రానికి సర్టిఫికేట్‌ను ఇవ్వకపోతే ఆంధ్రదేశమంతటావిరాహారదీక్షలు జరుపుతామని ప్రకటనలిచ్చారు. దీనివల్ల సమస్య ఇంకా తీవ్రతరమై రాజకీయ రంగం చవ్వే ప్రమాదం వుంది!

ఆ చిత్రంలో నేటి సాంఘిక, రాజకీయ వ్యవస్థపై విసుర్లున్నాయని, మార్పు జరగకపోతే పోటీప్రభుత్వం ఏర్పాటుచేసే లాంటి సన్నివేశాలున్నాయని అంటున్నారు. చిత్రం మొత్తంమీద మూడు రీళ్ళు సెన్సారు వారి ఆభ్యంతరాలకు గురయినట్లుగా వార్తలు అందుతున్నాయి. ఏంజరుగుతుందో వేచిచూడాలి!

సినిమావారి రాజకీయాలు!

ఎన్. టి. రామారావు 'తెలుగుదేశం' పార్టీని స్థాపించిన తర్వాత సినిమారంగం లోవివారు దాన్నిగురించి నోరుమెదల్చటంలేదు. దీనికి అనేక కారణాలున్నాయి. ఆయనకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే, మళ్ళీ ఆయన పిలిమాల్లోవటించడం ప్రారంభించినవ్వుడు తమపరిస్థితి ఎలావుంటుందోవని ఒకభావన అయితే, ఆయన్ను సమర్థిస్తే కేంద్రప్రభుత్వ ఆగ్రహానికి అనవసరంగా గురికావలసివస్తుందని కొంతమంది ఉద్దేశ్యం కావచ్చు. ఫలితంగా ఎవరికివారు కిమ్మనకుండా వున్నారు. ఆయన రాజకీయరంగంలోకి దిగేముందు పరిగ్రహమను వంప్రదించలేదని మరికొంతమందిలో వుంది. కాని కొందరు పటీనటులు 'తెలుగుదేశం' పార్టీకి విరాళాలు విచ్చారని ప్రజల్లో ప్రచారమైంది. ఇచ్చినవారెవరూ 'మేము ఇచ్చా' మని చెప్పరు!

ఈవిధంగా పరిగ్రహంలో అన్నివిధాల స్తబ్ధతేకనపడుతూంది.

——

ప్రశ్నలు

(11 వ పేజీకొరవ)

వడివింది కాంట్రి కొడుకు ఎంత మరీ క్రూరంగా చూపించాలి కాంట్రి దర్శకుడు కూతురినే తనే ఆవిధి చేయించాడు!

ఎ. వి. ఎస్. ప్రసాద్ గూడూరు

జి. ఆనంద్‌పాడిన తొలిచిత్రమేది: అయన చిరునామా?

• నవత వారి 'అమెరికా అమ్మాయి' చిత్రంలో తొలిసారిగా పాడారు. అయన అడ్రసునెం.2 కాయ్యాతోప్,మద్రాసు24.

జి. విజయబాబు గూడూరు

ఎన్. టి. ఆర్. రాజకీయాలలో దిగిన తర్వాత, తీరికలేక దండకావనుడు చిత్రాన్ని తగులబెట్టేశాడా?

• క్రిందటినెల ఆచిత్రం షూటింగ్ జరుగ లేదు. మేనెల ఒకటవ తేదినుంచి 20తేది వరకు ఆ చిత్రం షూటింగ్ జరుగుతోంది.

——


WANTED

ACCOUNTANT
CUM TYPIST
for our factory.
Contact immediately.
COLLOID COATS
Industrial Estate
NELLORE-4;PHONE:4668

ఫోన్ : 5189

రైతు సోదరులకు, పారిశ్రామికులకు

అపూర్వ అవకాశము



నమ్మకమైనవి మన్నికగలవని అన్నిచోట్ల బుజువుకాబడిన

'సుగుణ'

మోటార్లు, మోనోబ్లాకులనే ఎన్నుకోండి.
పుష్కలమైన పంటలు పండించండి.
3 హెచ్. పి. నుండి 20 హెచ్. పి. వరకు
రెడీ స్టాకు లభించగలదు.
సింగిల్ ఫేస్ మోటార్లు, పిస్టను పంపులుకూడా లభించగలవు.

M/s. మూర్తి ఇంజనీరింగ్ కంపెని
16/592/1 నుబేదారుపేట రోడ్డు
నెల్లూరు-524 001.

హరిజనులలో విరోధాలు తమ అభివృద్ధికే నిరోధాలు!

ఏ వాటికైనా విద్యా'నగరం'గా పెంపొందింపచేస్తుందనిపిస్తుంది.

అక్కడి విద్యార్థుల ప్రతిభ, క్రమశిక్షణలకు, 2 వతేది జరిగిన వార్షికోత్సవం ప్రతిబింబం. ఈ సభను రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి అధ్యక్షించారు. అన్ని కాలేజిలమాదిరి కాకుండా, విద్యానగర్ ఇంజనీరింగుకాలేజి ఒక ప్రత్యేక ప్రతిపత్తిని సాధించాలని, గ్రామసీమల సౌభాగ్యానికి ఇక్కడ తయారయ్యే ఇంజనీర్లు తమ విజ్ఞానాన్ని అంకితం చేయాలని జనార్దనరెడ్డి ఆకాంక్షించారు.

రాష్ట్ర విద్యుత్‌బోర్డు అధ్యక్షుడు శ్రీ నార్ల తాతారావు సభకు ముఖ్య అతిథి. విజ్ఞానపరంగా మన దేశం నిద్రావస్థలో పడివుంది: దీనిని విద్రలేపి విశ్వమానవ సౌభాగ్యానికి విజ్ఞానసోపానాలు నిర్మింపచేయాలన్నారు తాతారావుగారు.

సభలో శంకరాభరణంజంట - విశ్వనాథ్, సోమయాజులను, శ్రీమతి సావుకారు జానకిని సన్మానించారు. తొలి సన్మానితులిద్దరిపి సి సి మా ప్రసంగాలేకాని, జానకిమాత్రం అద్భుతంగా మాట్లాడింది. ఆమె ఆంగ్ల ఉచ్చారణ, ఉపన్యాసవేగం శ్రోతలను ముగ్ధులనుచేశాయి. సామాజికాభివృద్ధికి ప్రధాన ఆటంకంగావున్న కుల, మత, వర్గ విద్వేషాలు, వ్యత్యాసాలులేని విద్యానగరం, ఆదర్శ సమాజానికి ప్రతీకగా వున్నదన్నదామె. సభలో శ్రీ భుజంగరాయశర్మకూడా మాట్లాడారు, తొలుత కాలేజి కరస్పాండెంట్ శ్రీ ఎల్. పద్మనాభరెడ్డి, విద్యార్థిసంఘం అధ్యక్షుడు శ్రీ సి. రామకృష్ణ స్వాగతించారు; ప్రిన్సిపాల్ శ్రీ డి. గోపాలరెడ్డి నివేదిక చదివారు.

> జిల్లాలో మంత్రులు
> (5 వ పేజి కొరవ)

విశ్వవిద్యాలయ స్థాయిలో మెరిట్ ర్యాంకులు పొందిన విద్యార్థులు ఎం. వాగిరెడ్డి, ఎల్. గోపాలరెడ్డి, పి. వెంకట్రామరెడ్డి, ఎల్. శ్రీనివాసులురెడ్డి తదితరులకు జానకిచేత బహుమతులిప్పించారు. 1980 నుంచి యూనివర్సిటీ మెరిట్ ర్యాంకులలో అధికభాగం ఈ విద్యార్థులే సాధించారు: అభినందనలు.

బుచ్చి అంబేద్కర్ జయంతి

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కోనేరు రంగారావు నిన్నటిసాయంత్రం బుచ్చిరెడ్డిపాళెంలో అంబేద్కర్‌జయంతిలో పాల్గొని వెళ్ళారు. ఒక ఉత్సవంగా, వేడుకగా, ఆడంబరంగా, అట్టహాసంగా జరిగిన ఈ జయంతి సభను ఎమ్మెల్యే శ్రీ గిద్దలూరు సుందరరామయ్య అధ్యక్షించారు. బడుగు వర్గాలకు ఆర్థిక, సాంఘిక రాజకీయ సమానత్వ సాధన కోసం అంబేద్కర్ అందరికీ ఓటు హక్కు నిచ్చాడు: ఆయన ఆలోచనా ధోరణిని ఆచరణలోపెట్టి, అణగారినప్రజల అంధకార జీవితాలలో వెలుగు నింపగల్గుతున్నది ఇందిరాగాంధీ- అన్నాడు సుందరరామయ్య.

> బుచ్చి అంబేద్కర్ జయంతిలో మంత్రి కోనేరు రంగారావు

కోనేరు రంగారావు కుండ బ్రద్దలు కొట్టినట్లు మాట్లాడాడు. అంబేద్కర్ కాలంనాటిపరిస్థితులుఈనాడులేవు అయితే ఈనాటి ప్రధానసమస్య అంతర్గత అస్పృశ్యత: హరిజనులు, అరుంధతీయుల మధ్య పరస్పర అస్పృశ్యత, విభేదాలు, విద్వేషాలు ఇంకా కొనసాగుతున్నాయి: వాటిని నివారించనిదే హరిజనాది బలహీన వర్గాల అభివృద్ధికిప్రభుత్వం సృష్టించే అవకాశాలు సక్రమంగా వినియోగించుకోలేము అన్నాడు మంత్రి.

జి. ప. ఛేర్మెన్ శ్రీ ఒరేపల్లి వెంకటసుబ్బయ్య, సమితిరాజా శ్రీ సామంతు సుబ్బారెడ్డి, శ్రీ ఆదెయ్య, జిల్లా షె. కు. సంక్షేమ సంఘాధ్యక్షుడు శ్రీ అర్జునరావు తదితరులు సభలో మాట్లాడారు.

బుచ్చితర్వాత కావలి, ఎమ్మెల్యే శ్రీ యానాదిరెడ్డి ఆతిథ్యం స్వీకరించి మంత్రి వెళ్లిపోయారు. ——

సద్గతి
(11 వ పేజికొరవ)

రోజంతా రెక్కలు ముక్కలయ్యేట్లు కష్టపడి, కడకు సొమ్మసిల్లి, అట్లానే నడివీధిలో కూలబడిపోయి, ప్రాణం వదుల్తాడు.

అగ్రకులాలవారి యిళ్ళమధ్య 'అంటరానివాడి' శవం పెద్ద చిక్కు అవుతుంది. దాన్ని తీసుకపోవడానికి హరిజనులెవరూ రారు: బ్రాహ్మణులు తొలగించలేరు. ఇంతలో చీకటిపడ్తుంది: భోరున వర్షం. ఆ వర్షంలో దుఖియా భార్య హృదయ విదారకంగా యేడుస్తూవచ్చి, ఘాసిరామ్‌ని నిందిస్తుంది. వర్షం వెలిసిన తర్వాత ఘాసిరామ్ దుఖియా శవానికి ఒకతాడు బిగించి, ఊరి బయటకు లాక్కెళ్లి వదిలేస్తాడు. ఇంటికితిరిగివచ్చి, యింటిముందు నీళ్ళుచల్లి 'శుద్ధి' చేయడంతో కథ ముగుస్తుంది.

ప్రేమ్‌చంద్ కథ అయితే అంతటితో ముగుస్తుంది కాని, సత్యజిత్‌రే చిత్రం ముగియదు. మంత్రజలం చల్లుతున్న బ్రాహ్మణునిమీదినుంచి కెమరా మెల్లగా గొడ్డలి మీదికి మరలుతుంది. చింత మొద్దులో గొడ్డలివేటు- ఆ దృశ్యంనుంచి కెమరా క్రమంగా దూరమైపోతుంది. ఇదీ ముగింపు.

సత్యజిత్ రే చిత్రాలలో ఈ ముగింపు వుండదు సాధారణంగా, సత్యజిత్ రే గొప్ప మానవతావాది గనుక, ఆయన చిత్రాలలో కూడా ఆర్ద్రతే ప్రధానంగా ఉంటుంది. ఈ సమాజంలోని దౌర్బల్యాలను, దుర్మార్గాలను సహజంగా ప్రతిబింబిస్తూ, మానవత్వంమీద గొప్ప నమ్మకం వ్యక్తం చేస్తారాయన తనచిత్రాలలో. ఐతే ఈ చిత్రంలో సమాజంలోని వర్గవర్ణ తారతమ్యాలను, అగ్రవర్ణాలవారైన అగ్రకులాలవారి దోపిడీవిధానాన్ని యథాతథంగా ప్రతిబింబించడమేకాక, ముగింపులో ఈ దోపిడీకి అంతం ఏదో కూడా సూచిస్తాడు.

మండుటెండలో మొండి గొడ్డలితో పేళ్ళుచీల్చే దుఖియా ఒకవైపు, చల్లని నీడలో, కడుపులోచల్ల కదలకుండా, సుఖంగా యిల్లాలితో ముచ్చటలాడే భూస్వామి ఘాసిరామ్ మరొకవైపు, ఇదీ దృశ్యం. ఇందులో సమాజంలోని రెండు వర్గాలు, వర్ణాలమధ్య తారతమ్యం చూపుతాడు దర్శకుడు- తానుగా ఏ వ్యాఖ్యానమూ చేయకుండానే! 'అంటరానివారి' అజ్ఞానం, మూఢనమ్మకాలనుంచి, వారి శ్రమను దోచుకుంటున్న అగ్రకులాల దోపిడీవిధానం యిందులో వ్యక్తమవుతుంది. ఈ సమాజంలో వర్గవ్యత్యాసంతోపాటు, వర్ణవ్యవస్థకూడామౌలికమైందేనని; దోపిడీవిధానానికి ఈ రెండూ దోహదం చేస్తున్నాయని దర్శకుడు స్పష్టంచేస్తాడు.

చీకటిపడినతర్వాత ఘాసిరామ్ దుఖియా శవాన్ని లాక్కెళ్ళి ఊరి వెలుపల వదిలేసివస్తాడు. దోపిడీవర్గం తన ఆధిక్యాన్ని నిలబెట్టుకోడానికి, తన ప్రయోజనాలను కాపాడుకోడానికి ఎంతటి అమానుషానికైనా వెనుకాడదని ఈ సన్నివేశం చెప్తుంది. అది 'అంటరాని'వార్ని అజ్ఞానంలో, మూఢవిశ్వాసాలలో ముంచి, వారి శ్రమశక్తిని దోచుకోవడమేకాక, వాటిద్వారానే తమ ప్రయోజనాలనుకూడా కాపాడుకొంటుందని 'శుద్ధి'కార్యక్రమంతో వెల్లడిచేస్తాడు. దీనితోపాటు, సమాజంలోని నిరుపేదల నిస్సహాయస్థితినికూడా దర్శకుడు చెప్తాడు. దుఖియా దుర్మరణం హరిజనులలో ఆవేదననైతే కల్గిస్తుంది గాని, ఆ అన్యాయాన్ని ఎదుర్కొనే స్థితిలో వారులేరు. దుఖియా భార్యరోదన హృదయవిదారకంగానే వుంటుంది: దుఖియాకు జరిగిన అన్యాయం అందరికీ తెలుసు. కాని ప్రతిఘటించే శక్తిలేదు. ఈ వాస్తవాన్ని దర్శకుడు సహజంగాను, సున్నితంగాను చెప్పాడు.

ఇటీవల కొంతమంది దర్శకులు సమాజంలోని మంచిచెడులను, ఆర్థిక అసమానతలను, వర్గదోపిడీని వాస్తవికంగా తెరపై ప్రతిబింబిస్తున్నారు. అది మంచిదే కాని, సామాజిక పరిస్థితులను యథాతథంగా ప్రతిబింబించినంత మాత్రాన చాలదు. ఈనాడు సినిమాకళ సామాజిక వాస్తవాన్ని మాత్రమే ప్రతిబింబించేది కాకూడదు; అది సామాజిక చైతన్యాన్ని కూడాకల్గించాలి. ప్రదీప్‌సేన్ అనే విమర్శకుడు అన్నట్టు- A true political revolutionary film must raise consciousness (at whatever level). It must constitute, therefore, an act of rebellion, be a part of the general movement of the masses, and not simply a leftist treatise on how bad our lives are in the third world. 'సద్గతి' లో సత్యజిత్ రే చూపిందదే! ఇందులో వర్గదోపిడీని సహజంగా చూపడంతోపాటు, వర్గశత్రువును వేలెత్తి చూపుతాడు; అతనిపై మనకు కోపం కల్గిస్తాడు. ఎవర్నైతే పేదవాడు తాను నిత్యం తన జీవానికి ఉపయోగించే పనిముట్లతోనే సమాజాన్ని మార్చడానికి వినియోగిస్తాడని సూచిస్తాడు. ఈ ముగింపుతో చిత్రానికొక గొప్పప్రయోజనం ఏర్పడింది. అదీ 'సద్గతి' విశిష్టత.

—గోపి

——

నెజ్ఞా
(11 వ పేజి కొరవ)

గోపాలకృష్ణ, డి. పి. ఆర్. ఓ., ఎం చంద్రశేఖరయ్య, జె. కె. రెడ్డి, నటి రమాప్రభ తదితరులంతా మాట్లాడారు.

ఇక బహుమతుల వివరాలకువస్తే- చెరువు జమ్మలపాళెం వారు ప్రదర్శించిన కోహినూర్ నాటిక ఉత్తమంగా ఎన్నికైంది.: ద్వితీయం నిజామాబాదువారి లంకాదహనానికి దక్కింది. ఉత్తమ నటుడు పి. బుద్ధయ్యచౌదరి (కోహినూర్) రెండవ బహుమతి కె. వెంకటేశ్వరరావు (లంకాదహనం): ఉత్తమ విలన్ ఎం. రాఘవేంద్రరావు (ఇదేనాదారి): ఉత్తమ హాస్యనటుడు జె. వి. ఎస్. జి. ప్రసాద్ (త్రివేణి): క్యారక్టర్ నటుడుగా వి. ఉమామహేశ్వరరావు (నూరీడు) ఉత్తమనటిగా సుమతి (సుమతి) ఉత్తమ రచయితగా ఎల్. వి. శ్రీరామ్ (లంకాదహనం)· ఉత్తమ దర్శకుడుగా శ్రీ పి. బుద్ధయ్య చౌదరి (కోహినూర్) ఎన్నికయ్యారు

ఈసారి నాటకాలేలేవు. అన్నీ నాటికలే!

ఏకపాత్రాభినయాల్లో పౌరాణిక విభాగానికి ఎం. చంద్రమౌళి శ్రీనివాసులు రెడ్డి (ముత్తుకూరు) చారిత్రక విభాగంలో ఎం. నీలకంఠం, ఎ. శ్రీనివాస్‌రాజా (కలువాయి) ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందారు.

——

స్థాపితం : 1978
Grams : "SUREPASS"
Phones: CON. : 5569 RESI. : 3738

శ్రీ సర్వోదయ కాన్వెంటు (రిజిష్టర్డు)

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడిన సంస్థ)

బారకాసు - నెల్లూరు-524 001

L. K. G. మొదలు 6వ తరగతి వరకు అడ్మిషన్లు 15-5-82 నుండి తీసుకొనబడును.

మంచి అనుభవముగల టీచర్లచే ఇంగ్లీషులో బోధింపబడును.

రిక్షా సౌకర్యము గలదు.

డాన్సు, కరాటే, సంగీతం అదనముగా నేర్పబడును.

అన్ని తరగతులలో కొద్ది సీట్లు మాత్రమే గలవు.

ప్రాస్పెక్టస్ : రూ. 2/-

Rotary Ann శ్రీమతి బొమ్మిన రామరత్నం,
సెక్రటరీ మరియు కరెస్పాండెంటు.

గత అయిదు సంవత్సరముల నుండి నెల్లూరు పురజనులు యిచ్చిన సహకారమునకు మా కృతజ్ఞతలు.

Kelvinator REFRIGERATORS



sold and serviced in over 140 countries

అథరైజ్డ్ డీలర్లు నెల్లూరు స్టాకిస్టు
సాయినాధన్ & కంపెని
ట్రంక్‌రోడ్, నెల్లూరు

IMMEDIATE SALE

Bell & Howell 8 m. m Sound Projector, Binoculars, Yashica 8 m.m. Movie Camera, American Dinner Set Etc. for Sale at Nellore. Telephone 4764 Only on Sunday May 9.

నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో
E P No. 58/79
O S No. 225/64

నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ —పిటిషనరు (D H R)

1. షేక్ మొహమ్మద్ బాసిం వగైరాలు —రెస్పాండెంట్లు (J D S)

ఈ నెంబర్ను డిక్రీబాకీగాను రెస్పాండెంట్లు తాలూకు నెల్లూరు మునిసిపల్ వార్డు నెం. 15, మహేదాదుపేట జండా వీధిలోని డోరు నెం. 54 గల యిల్లు స్థలము పై కోర్టువద్ద తే 23-6-82 దీ పగలు 11 గంటలనుండి వేలం వేయబడును.

డిక్రీదారు విలువ రూ 1500-00 లు
అమీనావిలువ 5.000-00 లు

—టి. సుందరరామిరెడ్డి
పిటిషనరు అడ్వొకేటు.

నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో
E. P. 10/77 O. S. 668/76

జాలాది రామమ్మ -వాది D.Hr
అలంశెట్టి జయరామయ్య -ప్రతివాది J. Dr.

అలంశెట్టి జయరామయ్య S/o సుబ్బరామిశెట్టి C/o బింకెన వాదిశెట్టి పిడూరి పాలెం, బద్వేలి పోస్టు, వయా గూడూరు నెల్లూరు జిల్లా.

నీ తాలూకా భూములు వేలం జరిగి సదరు భూములు తాలూకా కోర్టువారు విక్రయ పత్రమును వ్రాసి యిచ్చుటకు మీకుగల ఆక్షేపణలు 15-7-82 తేది ఉదయం 10-30 గం॥ తెలుపుకోవలసినది. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

—ఇ. వి. శర్మ
వాది (డి. హెూ.) అడ్వకేటు

For BEST IN PRINTING
SARATHY PRINTERS
YADLAVARI STREET
NELLORE-1.

మా జయంతిమార్కెటింగ్ డివిజన్ నందలి

గ్రూప్-1 "అమరావతి" ఉపయుక్త వాయిదాల పథకము

తేది 9-5-82 ఆదివారం ఉ॥ 11 గంటలకు

ట్రంకురోడ్ ఆంధ్రబ్యాంక్ ఆవరణంలో

శ్రీ బి. సి. పాండురంగం I. A. S. గారిచే

(జాయింట్ కలెక్టరు - నెల్లూరు)

ప్రథమ డ్రా

జరుపబడును.

బహుమతి ప్రదాత

శ్రీ ఎన్. శ్రీరామమూర్తి M. L. C. గారు

(ఎడిటర్ : జమీన్‌రైతు)

ముఖ్య అతిథి

శ్రీ యం. యం. కె. మొహిద్దీన్‌గారు

(జిల్లా కరెస్పాండెంట్ - ఈనాడు దినపత్రిక)

సభ్యులెల్లరకూ ఆహ్వానం

హరిహర

మార్కెటింగ్ కాంప్లెక్స్

19-C, ట్రంక్‌రోడ్, నెల్లూరు-524 001

(ఆంధ్రబ్యాంక్ ఆవరణలో)

JHANSI ADVERTISERS

మంచిని ఆదరించే నింహపురి ప్రజలకు జరవాక్ర

దాంబే, కలకత్తా, బెంగుళూరు, మద్రాసు,

హైదరాబాదు మొదలగు ముఖ్యపట్టణములలో

ప్రఖ్యాతి గాంచిన

క్వాలిటీ సబ్‌జీరో ఐస్‌క్రీమ్స్

(మద్రాసు)

ఇప్పుడు నెల్లూరు పట్టణములో 26-4-82 నుండి లభ్యమగుచున్నదని తెలుపుటకు సంతసించుచున్నాము.

మ్యాకేజి. బర్త్‌డే వగైరా పార్టీలకు ముందుగా ఆర్డరు యిచ్చిన ఎంతకావలసిననూ సప్లయి చేయగలము

: పంపిణీదారులు :

ఇందిరా జనరల్ స్టోర్స్

(పాతతోట సమీపం)

ట్రంకురోడ్డు :: నెల్లూరు.

మీరు యింటిలోనే ఐస్‌క్రీమ్ తయారు చేయాలనుకున్నారా?

మమ్మ సంప్రదించండి.

ఆలోచిస్తూ

అవకాశాన్ని వదలకండి

నెలకు రూ. 200 లేక 100 నెలలు 50

సభ్యులు 350, నెలకు ఒక్క ప్రైజు

రూ. 10,000/-

నెలకు 4 నుండి 6 మందికి రూ. 1-25 పై వడ్డీతో రూ. 10,000/- లేక రూ. 5000/- అప్పులు యివ్వబడును. 350 మంది సభ్యులలో 50 మందికి ప్రైజులు, 275 మందికి అప్పులు, మిగిలిన ఆనగా ప్రైజులు, అప్పులు రాని 25 మందికి వారి స్కీము మొత్తము మీద 10% బోనస్ యివ్వబడును.

రూ. 200/- చెల్లించు సభ్యులు వారు చెల్లించిన నెల చందాల మొత్తము తిరిగి పొందుచూ మరియు రూ. 9800/- నుంచి రూ. 1000/- వరకు అధికముగా పొందగలరు. రూ. 100/- చెల్లించు సభ్యులు వారు చెల్లించిన నెల చందాల మొత్తము తిరిగి పొందుచూ మరియు రూ. 4900/- నుంచి రూ. 500/- వరకు అధికముగా పొందగలరు.

సభ్యులే లక్కీ డ్రా మరియు లోన్ డ్రా లు జరిపి ఫలితములను మా సంస్థకు యిచ్చుట. ప్రతి నెలా సభ్యులు చెల్లించు పూర్తి మొత్తమును సభ్యులకే వినియోగించుట, సభ్యత్వము మార్చుకొనుటకు వీలుకల్పించుట, సభ్యులువారు కోరిన పనులో వారు కోరిన కంపెనీ వస్తువుల కొనుటకు వీలు కల్పియుండు పద్ధతులు మాకే పరిమితం.

మాడర్న్ డీలర్స్


రూమ్ నెం. 15 ఎ, జె. వి. ఆర్. బిల్డింగ్స్,

ట్రంకురోడ్ - నెల్లూరు. ఫోన్: 4888

మాడర్న్ స్కీమ్ ఆర్టికల్స్




మోటర్‌సైకిల్ స్కూటర్ మొపెడ్



రిఫ్రిజిరేటర్ వాటర్ కూలర్ వాటర్‌హీటర్



టెలివిజన్ ఏర్ కూలర్ Two-in-one టేప్ రికార్డర్



టైప్‌రైటర్ కుట్టుమిషన్ గ్రైండర్

Printed at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore-1, (A. P.) India